


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 22 ఆగస్టు 2025

పేజీలు - 08



# 'బోడి' పెత్తనం!

## మాధవరం ప్రాంతంలో వ్యక్తి హల్‌చల్

ఏయ్!..
ఇక్కడ గుడి ఎందుకు కట్టారు?..
బడి అక్కడ కట్టాల్సింది కాదు.

ఈ రోడ్డు ఇలా ఎందుకు వేశారు?
మీరు రోడ్డులో ఇల్లు ఎలా కట్టారు?
కూల్చేయండి!..
ఈ స్థలం దత్తత తీసుకుంటున్నా

మీరు ఏం ఉద్యోగం చేస్తున్నారయ్యా?
నేను చెప్పినట్లు వినక పోతే మీ ఉద్యోగాలు పోతాయి
కలెక్టర్, ఆర్డీఓ మనకు మహా క్లోజ్
మనం ఎంత చెబితే అంత!.. జాగ్రత్త

కడప - మేజర్‌న్యూస్

అంటూ ఓ వ్యక్తి సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల్లో హల్చల్ చేస్తున్నాడు. ప్రజలను, రెవిన్యూ అధికారులను బెదిరించుకుంటూ పబ్బం గడుపుతున్నాడు. జిల్లా అధికారులకు అందిన ఫిర్యాదు మేరకు వివరాలు పరిశీలిస్తే.. జిల్లా ఉన్నతాధికారితో ఎవరో సన్నిహితంగా ఉన్న ఫోటోను తన ఫోన్‌లో పెట్టుకుని ఏకంగా సదరు అధికారి తనకు సన్నిహితం అంటూ ప్రగల్భాలు పలుకుతున్నాడు. గ్రామాల్లో కక్షలకు ఆజ్యం పోస్తున్నాడు. ఒంటిమిట్ట మండలంలోని మాధవరం 1,2,3 కాలనీకి చెందిన ఓ వ్యక్తి వ్యవహార తీరు తీవ్ర వివాదస్పదంగా మారింది. తాను ఈ స్థలాన్ని.. ఈ వీధిని.. ఈ గ్రామాన్ని దత్తత మిగతా 2పేజీలో



# ఆరేళ్ల తరువాత ఊరట

## ఉపాధి పెండింగ్ బిల్లుల మంజూరుకు చర్యలు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

**గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు చేసి వైసీపీ ప్రభుత్వ కక్షసాధింపు చర్యతో బిల్లులు అందక ఆర్థికంగా నష్టపోయిన వారికి ఊరట కలిగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాంటివి కడప జిల్లాలో రూ.60కోట్ల నుంచి 70 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. అందులో చెల్లించకుండా ఆగిపోయినట్లు అధికారిక లెక్కల్లో చూపిన రూ.20 కోట్లను ఆరు మాసాల క్రితం ప్రభుత్వం చెల్లించింది. నమోదు కాకపోయినా పనులు పూర్తి చేసినట్లు అధికారుల వద్ద రికార్డుల్లో ఆధారాలు ఉన్న వాటికి ప్రస్తుతం బిల్లులు విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. మరో రూ.30కోట్లకుపైగా అసలు లెక్కాపత్రం లేకుండా నాటి వైసీపీ ప్రభుత్వం ఇబ్బందిపెట్టినవి ఉన్నట్లు అంచనా వేశారు. వాటికి అవసరమైన ఆధారాల సేకరణపై దృష్టి సారించారు. ప్రభుత్వ ఆదేశాలతో డ్వామా జిల్లా అధికారులు నియోజకవర్గాల వారీ కీలక సమావేశాలను ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్నారు. ఉపాధి పెండింగ్ బిల్లుల మంజూరుకు చర్యలు**

టీడీపీ ప్రభుత్వం (2014-19)లో ఉపాధి హామీ పథకం పనుల బిల్లులకు ఇప్పుడు మోక్షం లభిస్తోంది. మెటీరియల్ కోటా నిధుల ద్వారా అప్పట్లో పెద్దఎత్తున పనులు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీరోడ్లు, డ్రైన్లు, శ్మశానాల అభివృద్ధి, పాఠశాలలకు ప్రహరీలు, మొక్కల పెంపకం, చెత్త నుంచి సంపద తయారీ (డబ్ల్యూపీసీ) కేంద్రాలు, అంగన్వాడీ, పంచాయతీ భవన నిర్మాణాలు భారీగా చేపట్టారు. జిల్లాలో సుమారు రూ.500 కోట్ల మేర పనులు నాటి టీడీపీ ప్రభుత్వంలో జరిగాయి. 2019 ఎన్నికలకు ముందు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. అలా రూ.100 కోట్ల వరకు ఆగిపోయాయి. వీటిలో అత్యధిక భాగం టీడీపీ శ్రేణులు చేసి మిగతా 2పేజీలో

- నాటి టీడీపీ హయాంలో పెద్దఎత్తున పనులు
- చెల్లింపులను నిలిపివేసిన వైసీపీ ప్రభుత్వం
- భారీగా బకాయిలతో తెలుగు తమ్ముళ్ల అవస్థ
- ప్రస్తుతం వాటి చెల్లింపునకు చర్యలు
- ఆరు మాసాల క్రితం రూ.20 కోట్లు జమ?
- మిగిలిన బిల్లుల విడుదలకు చర్యలు
- ఆధారాలతో అప్లోడ్ చేస్తున్న అధికారులు
- నేడో..రేపో చెల్లింపులు..

### సీఎం బాబు ప్రత్యేక చొరవ..



2014-19 మధ్య కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపు విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు చర్చించి నిధుల చెల్లింపులకు ఉన్న అడ్డంకులను తొలగించారు.

# విద్యుత్ షాక్‌తో... రైతు మృతి



## ఆ కుటుంబంలో విషాదఛాయలు

దువ్వూరు, మేజర్ న్యూస్ :
దువ్వూరు మండల పరిధిలోని చిన్న బాకరాపురం గ్రామానికి చెందిన చింతల పాశం శ్రీనివాసులు (54) అనే వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం తోట దగ్గరకు వెళ్ళి నీళ్ల కోసం మోటర్ ఆన్ చేస్తుండగా ..మిగతా 4పేజీలో

# మట్టి గణేష్ విగ్రహాలనే... వాడుదాం!

## పర్యావరణ పరిరక్షణకు చేయూతనిద్దాం

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: సహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటి ని ప్రోత్సహించాలని, పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యతగా చేయూతను అందిద్దామని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. వినాయక చవితి విశిష్ఠతను కాపాడేందుకు మనమందరము సమిష్టిగా

# ట్రిపుల్ ఐటీలో పి-2 విద్యార్థి ఆత్మహత్య

## మృతదేహాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ



2లో

# అందరి సహకారంతో శాంతియుతంగా వినాయక పండుగ



వార్త 2వ పేజీలో

# ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

5లో

# గణేష్ మండపాల ఏర్పాటుకు.. పోలీసుల అనుమతి తప్పనిసరి



వార్త 8వ పేజీలో

# మట్టి గణేష్ విగ్రహాలనే వాడుదాం!

(మొదటి పేజీ తరువాయి)

కృషిచేయడం వల్ల ఒక గొప్ప మార్పును సాధించవచ్చునన్నారు. సహజ రంగులతో మట్టి విగ్రహాలను తయారు చేయడం స్వచ్ఛతకు ఒక చిహ్నామే గాక.. ఖర్చుకూడా తగ్గి ఆర్థికంగా కూడా కొంత వెసులుబాటు కలుగుతుందన్నారు. మనమందరము వినాయకుని పండుగను పర్యావరణానికి అనుకూలంగా. జరుపుకుందామన్నారు. మన చెరువులు,జలవనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందామనీ అన్నారు. చెరువులు, సరస్సులు జలాశయాలు, జీవరాశుల మనుగడ ముఖ్యమని వాటి సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు. వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు విషపదార్థాల వినియోగం వలన జలవనరులు కాలుష్యానికి గురవుతున్నాయన్నారు. వీటి వలన జలవనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవనం పై ప్రభావము కలుగుతుందన్నారు. నీటిలో విష రసాయన వ్యర్థాలు కలవడం వలన ఊపిరితిత్తులతో పాటు, చర్మ, రక్త, కంటి సంబంధ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన వినాయకుని ప్రతిమలను వినియోగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.

**చేయకూడనివి...**

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాలు వుంటాయని కనుక ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల తయారీని మానేద్దాం. కృత్రిమ రంగులలో కాడ్మియం, పాదరసం, ఆర్సెనిక్, తగరము, కార్బన్ వంటి రసాయనాలు ఉండటం వలన జలవనరులు కలుషితమవుతాయి. విగ్రహాల అలంకరణకు ప్లాస్టిక్, థర్మోకోల్ వంటి వస్తువులు వాడటం వలన జలవనరులు కలుషితమవుతాయి.

**చేయవలసినవి...**

మట్టితో చేసిన ప్రతిమలను వాడుదాం.విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను, ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నార వంటి పదార్థాలను వినియోగిద్దాం.భూమిలో కలవని వ్యర్థాలను చెరువులు, సరస్సులలో కలవకుండా చూద్దాం. పండుగ రోజులలో లౌడ్ స్పీకర్ల వాడకాన్ని నిబంధనలకులోబడి వినియోగిద్దామన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని భార్య శివమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు

# అందరి సహకారంతో శాంతియుతంగా వినాయక పండుగ

## ఎస్పీ అశోక్ కుమార్

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో శాంతిని నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నా రు, ఈనెల 27వ తేదీ వినాయక చవితి పండుగ నవరాత్రులు ప్రారంభం మొద లుకొని నిమర్జనం వరకు శాంతియుతంగా జరిగేలా జిల్లా ప్రజలంతా పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు, జిల్లాలోని వినాయక ఉత్సవా లకు ganeshutsav.net వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సింగిల్ విండో విధానంలో మాత్రమే అనుమతులు పొందాలి. అనుమతి పత్రంలో పే ర్కొన్న నిబంధనలను తప్పక పాటించాలి. ప్రైవేట్ స్థలంలో మంటపం ఏర్పాటు చేస్తే స్థల యజమాని రాతపూర్వక అనుమతి తప్పనిసరి. పేర్కొ న్నారు, మంటపం కోసం అనుమతి పత్రాల ప్రతులను మంటపంలో ఎల్లప్పుడూ అందుబాటులో కమిటీ నిర్వాహకులు ఉంచుకోవాలన్నారు. వినాయక కమిటీ సభ్యులు ఉత్సవాలలో పర్యావరణం కాలుష్యం కా కుండా కేవలం మట్టి గణపతి విగ్రహాలు ఉపయోగించేలా ప్రయత్నించాలన్నారు, మంటపాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి నిమర్జనం రోజున ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రాంతాలలో మాత్రమే నిమర్జనం చేయాలన్నారు. ప్రతి మంటపం వద్ద సిసి కెమెరాలను అమర్చుకోవాలన్నారు, వినాయక మండపాల వద్ద డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు, మండపాల వద్ద ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు, మండపాల వద్ద గాని ఊరేగింపులలో గాని ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఆరేళ్ల తర్వాత ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఉండటంతో వారిని ఆర్థికంగా దెబ్బతీసేందుకు వైసీపీ ప్రభుత్వం అలా వ్యవహరించింది. కొంతకాలం తర్వాత పనులు చేసిన పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో వైసీపీ ప్రభుత్వం విజిలెన్స్, ఇతర శాఖల ఇంజనీరింగ్ సిబ్బందితో తనిఖీలు చేయించింది. పూర్తిచేసిన పనుల్లో భారీగా బిల్లులు తగ్గించి వేధింపులకు గురిచేసినట్లు ఆరోపణలున్నాయి. ఎక్కువమంది కోర్టుకు వెళ్లలేక, వేధింపులను తట్టుకోలేక బిల్లులు అడగడం మానేశారు. చివరకు కోర్టు ఆదేశాలతో కొందరికి చెల్లించిన నాటి వైసీపీ ప్రభుత్వం భారీగా బిల్లులను అసలు ప్రభుత్వ రికార్డుల్లో (ఆన్లైన్లో) నమోదు కూడా కాకుండా వర్క్ క్లోజర్ డేటా కింద చూపింది. దీంతో కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నివేదించే బిల్లుల జాబితాలో అసలు ఆ పనులు నమోదు కాకుండా నిలిచిపోయాయి. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ బిల్లులు రాకపోవడంతో పనులు చేసిన టీడీపీ శ్రేణులు తీవ్రంగా నష్టపోయారు. దీనికి సంబంధించి కడప జిల్లాకు సంబంధించి లేబర్ వేజెస్ కింద రూ.71 కోట్లు, మెటీరియల్ వేజెస్ కింద రూ.25 కోట్లు వెరసి రూ.96 కోట్లు చెల్లింపులు నిలిపివేసినట్లు తెలుస్తోంది.

**సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ..**

2014–19 మధ్య కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపు విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు చర్చించి నిధుల చెల్లింపులకు ఉన్న అడ్డంకులను తొలగించారు. ఇందులో భాగంగా వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా క్లోజ్ చేసిన 3,54,177 పనులు ప్రస్తుతం కొనసాగుతున్న పనుల కింద మార్పు చేశారు. కేంద్రం ఇచ్చిన ఈ వెసులుబాటుతో పనులు చేసిన వారికి బిల్లులు చెల్లింపు చేయడం ద్వారా న్యాయం చేసే అవకాశం ఏర్పడింది. ఈప్రక్రియపై సీఎం చంద్రబాబు సచివాలయంలో బుధవారం మరోసారి సమీక్ష జరిపారు. బిల్లుల చెల్లింపునకు సంబంధించి పనులను ఆన్ గోయింగ్ వర్కులుగా నమోదు చేశారు. దీనికి సంబంధించి కసరత్తు పూర్తి చేసిన పంచాయతీ రాజ్ శాఖ రూ.179 కోట్లకుగాను రూ.145 కోట్లను ప్రస్తుతం అప్లోడ్ చేసింది. ఈ మొత్తానికి సంబంధించి ఆర్థికశాఖ ఎన్ఐసీకి నిధులు విడుదల చేసింది.

**ఆధారాలు ఉంటే చెల్లింపు!**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పటికి టీడీపీ శ్రేణులు చేసిన పనుల్లో పూర్తయిన వాటికి చెల్లింపులు నిలిపివేయడమే కాక అసలు ఆన్లైన్లో నమోదు చేయడం, ఎంబుక్ లో రికార్డు చేయడం వంటివి కూడా ఆపివేసినవి భారీగా ఉన్నాయి. అలాంటి వాటికి కూడా ఆధారాలు ఉంటే తిరిగి నమోదు ప్రక్రియ పూర్తిచేసి చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని సీఎం కార్యాలయం నుంచి అధికారులకు ఆదేశాలు అందాయి. దీంతో అలాంటి వాటిని గుర్తింపుపై ప్రస్తుతం డ్వామా అధికారులు కసరత్తు చేస్తున్నారు. డ్వామా అధికారుల సమావేశాలు మూడు రోజులుగా జిల్లాలో నియోజకవర్గాల వారీ ప్రజాప్రతినిధుల సమక్షంలో డ్వామా అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహి స్తున్నారు. పనులు చేయించడంలో కీలకమైన డ్వామా సిబ్బంది, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ సిబ్బందితో సంయుక్తంగా ఈ సమావేశాలను నిర్వహించి అప్పట్లో పనులు చేసిన వారినికూడా పిలిపిస్తున్నారు. వారి వద్ద ఉన్న ఆదారాలను పరిశీలిస్తున్నారు. ఈ తరహావి కూడా భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. కొద్దిపాటి ఆధారాలున్నా అలాంటి వాటిని నమోదు చేసి బిల్లులు అందేలా చర్యలు తీసుకొనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, గ్రామస్తుల అకౌంట్లలో 23వ తేదీన ఈ మొత్తం నిధులు జమకానున్నట్లు తెలుస్తోంది.

# బోడి పెత్తనం!

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటున్నానని ప్రగల్భాలు పలుకుతున్నాడు. జిల్లా ఉన్నతాధికారుల పేర్లు చెప్పి ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల సరిహద్దులోని మాధవరం–1,2,3, కొత్త మాధవరం, పార్వతీపురం, ఒంటిమిట్ట, సిద్దవటం ప్రాంతాల్లో కిందిస్థాయి రెవెన్యూ అధికారులపై పెత్తనం చేస్తున్నాడు. 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వ పట్టాలు పొంది ఇళ్ళు నిర్మించుకున్న వారితో పాటు ప్రస్తుతం ఎవరైనా డీకేటీ స్థలాల్లో ఇళ్ళ నిర్మాణం మొదలు పెడితే సదరు వ్యక్తి అక్కడ ప్రత్యక్షమవుతాడు. ఇది అక్రమ నిర్మాణం. మీకు స్థలం ఇచ్చింది ఎవరు?. ఈ ఇంటిని కూల్చేయండి. ఇక్కడ రోడ్డు వేయాలి. ఈ స్థలం నేను దత్తత తీసుకుని మొక్కలు నాటాలి అంటూ బీరాలు పలుకుతున్నట్లు తెలుస్తోంది. 20 ఏళ్ళ క్రితం నిర్మించిన గుడి, ప్రైవేటు పాఠశాల వంటివాటిపై తన పైత్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. జిల్లా అధికారుల పేర్లు చెప్పుకుంటూ గ్రామ స్థాయిలోని వీఆర్ఎ, వీఆర్ఓలను బెదిరించడమే కాకుండా మండల స్థాయి అధికారులను సైతం ఇబ్బంది పెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈయన వ్యవహారం శృతి మించడంతో గ్రామాల్లో వివాదాలు, ఘర్షలు చెలరేగుతున్నాయి. ఈయనపై ఇప్పటికే పలు పర్యాయాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

వాస్తవానికి జిల్లా ఉన్నతాధికారి ఈయన గారికి బాగా పరిచయం ఉన్నా ఈ బోడి పెత్తనాన్ని అధికారులు సహించరు. కనిపించిన ప్రభుత్వ స్థలాన్ని అంతా తానే దత్తత తీసుకుంటున్నట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ స్థలాన్ని లీజు, దత్తత తీసుకోవాలంటే దానికొక నియమనిబంధనలు ఉంటాయి. స్వచ్ఛంధ సేవా సంస్థ లేక వ్యతిగతంగా ఆ స్థలాన్ని ఎందుకు లీజుకు కోరుతున్నాడో స్పష్టం చేయాలి. ఈ విధమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నామో వివరించాలి. గ్రామాభివృద్ధికి ఏమేరకు కృషి చేస్తారో వివరించాలి. ఎంత మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయో తెలియపరచాలి. అటువంటి ప్రణాళిక, నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తే జిల్లా యంత్రాంగమే వారికి అనువైన స్థలాన్ని సమకూరుస్తుంది. అలా కాకుండా ఇష్టానుసారంగా జిల్లా అధికారులు నాజేబులోఉన్నారని చెప్పుకుంటూ ప్రజలను, కింది స్థాయి రెవెన్యూ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. జిల్లా అధికారి నాకు తెలుసని బెదిరింపులకు దిగుతున్న సదరు వ్యక్తిపట్ల మండల స్థాయి రెవెన్యూ సిబ్బంది ఎందుకు సానుకూల దోరణితో వ్యవహరిస్తున్నారో అంతుచిక్కడం లేదు. చూసిచూడనట్లు ఉండటంతోనే ప్రజలపై ఈ బోడి పెత్తనం ఎక్కువైందనే ఆరోపణలున్నాయి. ప్రజలు, కింది స్థాయి రెవెన్యూ సిబ్బందిపై ఫిర్యాదులు చేయడం, పిటిషన్‌లు పెడుతూ వారిని తమ దారికి తెచ్చుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. దీంతో జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఇప్పటికైనా మండల అధికారులు చర్యలు తీసుకుంటారో.. లేదా ఈ పెత్తనాన్ని.. బెదిరింపులను భరిస్తారో వేచిచూడాల్సి ఉంది.

# ట్రిపుల్ ఐటీలో పి-2 విద్యార్థి ఆత్మహత్య

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఇడుపులపాయలోని ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్లో ఇంటర్ సెకండ్ ఇయర్(పియూసి–2) చదువుతున్న విద్యార్థి నరసింహ నాయుడు ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం తెల్లవారుజామున బాత్రూమ్ లో ఉరివేసుకుని బలవన్మరనానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని తోటి విద్యార్థులు గమనించి ట్రిపుల్ ఐటీ అధికారులకు తెలిపారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థిని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు పోవడంతో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్ లు విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విద్యార్థి స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా ఎద్పుల్ గ్రామానికి చెందినట్లు వెల్లడించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి విద్యార్థి మృతదేహాన్ని పరిశీలించారు. ఆత్మహత్యకు గల కారణాలను తోటి విద్యార్థులు, ట్రిపుల్ ఐటీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థి ఆత్మహత్య పట్ల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహ మండపాలకు అనుమతులు తప్పనిసరి

## సి.ఐ. చల్లని దొర




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** వినాయక విగ్రహ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా పొందాలని పెండ్లిమర్రి రూరల్ సిఐ చల్లని దొర పేర్కొన్నారు. పోలీస్, విద్యుత్ తదితర శాఖలతో అనుమతి ఉండాలన్నారు. అశ్లీల నృత్యాలకు అనుమతులు లేవని ఎవరైనా అతిక్రమించి ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలకు గురవుతారని తెలిపారు. విగ్రహ మండపం పరిసర ప్రాంతాల్లో మరియు నిమజ్జనం దగ్గర చిన్నపిల్లలను తీసుకెళ్ళ కూడదని సూచించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిమజ్జనం నిమిత్తం వెళ్ళే ప్రతి వాహనానికి రికార్డు ఖచ్చితంగా ఉండాలన్నారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో కడప ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థిని విజయం



**రిమ్స్ కడప, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నిర్వహించిన 2025 ఏపీ స్టేట్ పల్మనాలజీ అసోసియేషన్ సమావేశంలో జరిగిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో కడప ప్రభుత్వ వైద్య కళాశాల రెండవ సంవత్సరం పీజీ పల్మనాలజీ విద్యార్థిని డాక్టర్ భువనేశ్వరి ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జమున, పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ నూకరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ మరియు ఇతర అధ్యాపకులు ఆమెను అభినందించారు. విద్యార్థులు అంకితభావంతో చదువుతున్నారని, వారి ప్రతిభను గుర్తించి మరింత ప్రోత్సాహం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ జమున పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉన్న పరిశోధన, విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని ఆమె చెప్పారు.

## అందుల ఆశ్రమంలో అన్నదానం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీనివాస థియేటర దగ్గర గల వీర నారాయణమ్మ అందుల ఆశ్రమంలో వేముల గ్రామానికి చెందిన నారు బోయిన ఈశ్వరమ్మ 5వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు నారు బోయిన గంగాధర్ యాదవ్ (లైబ్రరీ గంగాధర) నారు బోయిన ఆంజనేయులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్ర మంలో 30 మంది వృద్ధులు దివ్యాంగులు పాల్గొన్నారు నిర్వాహకులు రామ్మోహన్ మాట్లాడుతూ అన్నదానం చేయడం మహా పుణ్య కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల మాజీ సర్పంచ్ నాగేశ్వరమ్మ. మస్తానయ్య శామీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యపై డివిజనల్ స్థాయి కమిటీ విచారణ

### ప్రభుత్వ ఆర్థిక సహాయానికి కృషి ఆర్డీవో సాయి శ్రీ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ పేర్కొన్నారు. దువ్వూరు మండలంలో ఇడమడక గ్రామంలొ రంగాగాళ్ళనరసింహులు అనే రైతు ఆత్మహత్య విచారణ నిమిత్తం డివిజనల్ స్థాయి విచారణ కమిటీలో భాగంగా జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ సాయి శ్రీ, మైదుకూరు వ్యవసాయశాఖ ఏడిఏ కృష్ణమూర్తి , తాసిల్దారు సంజీవరెడ్డి, మండల వ్యవసాయ అధికారి అమరనాధరెడ్డిలు కలిసి ఇడమడక గ్రామంలో నరసింహులు అనే రైతు ఆత్మహత్యల వివరాలపై విచారణ చేశారు. వారికుటుంబ సభ్యులు, రుణదారులతో ఆత్మహత్యల రైతు కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సహాయానికి కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. విచారణ చేసి తగిన న్యాయం చేసి ప్రభుత్వాన్ని నివేదిక అందజేస్తామన్నారు. రైతు ఆత్మహత్య కింద వర్తింపజేసే పరిహారాన్ని అందించడానికి ప్రయత్నిస్తామని ఆర్డిఓ సాయి శ్రీ తెలిపారు.

## నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కే వెలం వారి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ రామాలయంలో గురువారం నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారి కల్యాణాన్ని నిర్వహించారు. అంతకుమునుపు ఆలయంలో యజ్ఞాలు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కాశీభట్ల గోపీనాథ్ శర్మ నేతృత్వంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌ను సన్మానించిన పాత్రికేయులు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షుడు ముండ్ల శ్రీనివాసులు రెడ్డిని చెన్నూరు మండల విలేకరుల సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయులు గురువారం చెన్నూరు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మండల నూతన సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ముండ్ల శ్రీనివాసులు రెడ్డికి శాలువా పూల మాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాత్రికేయులు అర్.సి.కొండారెడ్డి, ఎల్.వి సుబ్బారెడ్డి, ఎల్.శివప్రసాద్, చీర్ల చెన్నయ్య, ఇ.మల్లికార్జున పాల్గొన్నారు.

## వైసిపి బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్ల బోయిన గంగాధర్ యాదవ్



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైసిపిపార్టీ బీసీ విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దువ్వూరు మండలం మనేరాంపల్లె గ్రామానికి చెందిన నల్ల బోయిన గంగాధర్ యాదవ్ ను నియమించినట్లు గంగాధర్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర వైసీపీ చీఫ్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వైసీపీ బీసీ విభాగపు ప్రధాన కార్యదర్శిగా దువ్వూరు మండలం మనేరాం పల్లె పల్లె గ్రామ నివాసి అయిన గంగాధర్ యాదవ్, తిరుపతిలో నివాసం ఉన్న గంగాధర్ యాదవ్ ను నియమించారు. ఈ మేరకు గంగాధర్ యాదవ్ కు నియామకపు ఉత్తర్వులను రాష్ట్ర వైసీపీ కమిటీ గురువారం అందజేసింది. ఇదే బీసీ విభాగపు రాష్ట్ర అధ్యక్షునిగా ఎమ్మెల్సీరమేష్ యాదవ్ ను నియమించిన, రాష్ట్ర వైసీపీ చీఫ్ ప్రధాన కార్యదర్శిగా గంగాధర్ గంగాధర్ యాదవ్ నియ మించారు. ఆయన సతీమణి చావలి అంజు యాదవ్ పోలీస్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గంగాధర్ యాదవ్ రాష్ట్రస్థాయి పదవిలో ఎన్నిక కావడం పట్ల పలువురు స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు మరియు అనుచర గణం హర్షం వ్యక్తంచేశారు. తనకు పదవి వచ్చినందుకు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డికి , రాష్ట్ర వైకాపా క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డికి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని గంగాధర్ యాదవ్ అన్నారు. తన ఎదుగుదలకు అభివృద్ధికి అవకాశం ఇచ్చిన వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటానని, ఆయన అడుగుజాడల్లోనే తన ప్రయాణం ఉంటుందని గంగాధర్ యాదవ్ అన్నారు.

## అర్హులైన దివ్యాంగుల ఫించన్లు తొలగించడం దుర్మార్గం

### వి.హెచ్.పి.ఎస్.రాష్ట్ర అధ్యక్షుడు చిన్న సుబ్బయ్య



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన దివ్యాంగుల ఫించన్లు వెరిఫికేషన్ పేరుతో తొలగించడం అత్యంత దుర్మార్గమని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్యం.చిన్న సుబ్బయ్య యాదవ్ అన్నారు. గురువారం కడప లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల పింఛన్లు తొలగించడం జరిగిందని తెలిపారు. వికలాంగుల పర్సంటేజీ 90 శాతం ఉంటే 40 శాతం వేశారని, ఇది చాలా అన్యాయమన్నారు. వైద్యులు చేసే పనికి వికలాంగులు బలివుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రూ. 6000.లు,రూ. 15000.లు పింఛన్ ఇచ్చిందని సంతోషపడిన వెంటనే వెరిఫికేషన్ పేరుతో డాక్టర్లు మంచానికి పరిమితం ఉన్న వారిని కూడా తొలగించారన్నారు. నిజమైన వికలాంగుల శాతాన్ని తగ్గించకుండా వారికి యధావిధిగా పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా మరో ఉద్యమాన్ని ప్రభుత్వం చవిచూడక తప్పదని వికలాంగుల హక్కుల పోరాట సమితి హెచ్చరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు డి. మాతయ్య, జిల్లా కార్యదర్శి ఎ.ఆంజనేయులు, చిన్నబాబు, ఉట్టిరాచయ్య పాల్గొన్నారు.

## 23న వెల్లాల దేవస్థానంలో వేలంపాట

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** అతి పురాతన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానాలకు సంబంధించి భక్తులు అందిస్తున్న పులగం బియ్యం దాన్యం మొదలగు వాటిని ప్రోగు చేసుకునేందుకు భూముల కౌలుకు ఈనెల 23న శనివారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె.వి.రమణ తెలిపారు దేవస్థానం ఆవరణంలో బహిరంగ వేలం ద్వారా నిర్వహించే ఈ వేలంపాటలో పాటదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తో హాజరు కావాలన్నారు ఈ ఆలయాలకు భక్తులు సమర్పించే పులగం, బియ్యం, కంది, శనగ, పెసర బేడలు, నూనె, ఎండు కొబ్బెర మొదలగు వాటిని ఏడాది పాటు ప్రోగు చేసుకునేహక్కు గాను ఈ వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు ప్రతి పటాదారుడు రూ.10 వేలు ధరవత్తుచెల్లించి ఈ వేలం పాటలో పాల్గొనాలన్నారు అదే రోజు శ్రీ చెన్నకేశవ సంజీవరాయస్వామి దేవస్థానానికి సంబంధించిన వెల్లాల పొలంలో11.29 ఎకరాల భూమిని మూడేళ్ల పాటు కౌలుకు వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనే పాటాదారుడురూ5 వేలు ధరవత్తు చెల్లించాలన్నారు హెచ్చు పాటదారుడు ప్రతి ఏడాది మునుగుత్త చెల్లించి భూమిని కౌలుకు సాగు చేసుకోవచ్చు అన్నారు హెచ్చుపాటదారుని ధరవత్తు మినహాయించి మిగతా వారి దరవత్తు సొమ్మును వాపస్ చేస్తామన్నారు

## శనివారం ఓం శాంతి వారి ఆధ్వర్యంలో రక్తదానం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విశ్వ భందుత్వ దినోత్సవం సందర్భంగా, భారత ప్రభుత్వంతో సంయుక్తంగా బ్రహ్మ కుమారిస్ సామాజిక విభాగం వారు దేశవ్యా ప్తంగా నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిర కార్యక్రమం స్థానిక సేవా కేంద్రమైన విజయనగరం వీధి లోని ఓం శాంతి భవన్‌లో, బొల్లవరం ఓం శాంతి భవన్‌లో శనివారం 23వ తేదీన నిర్వహిస్తున్నామని బ్రహ్మకుమా రీలు శాంత, శివ లక్ష్మి, హిమబిందు తెలిపారు. రాజ యోగిని ప్రకాశమణి దాదీ 18వ పుణ్య స్మృతి సందర్భంగా ఈ నెల 25వ తేదీ ప్రపంచ వ్యాప్తంగా విశ్వ బంధుత్వ దినోత్సవంగా నిర్వహించనున్న నేపథ్యంలో 23వ తేదీ శనివా రం బొల్లవరం ఓం శాంతి భవన్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయం త్రం 4 గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో ప్రొద్దుటూరు డిఎస్పీ పూతి భావన, తహసీల్దార్ గంగయ్య, పట్టణ ప్రముఖ వైద్యులు పాల్గొంటారని వివరించారు. కావున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బద్వేల్ రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన కృష్ణయ్య



**బద్వేల్ (గోపవరం), మేజర్‌న్యూస్:** బద్వేల్ రూరల్ సీఐగా క్రిష్టయ్య శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. బదిలీలో భాగంగా రూరల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న నాగభూషణం సికేదిన్నె పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కడప విఆర్‌లో ఉన్న క్రిష్టయ్యను బద్వేల్ రూరల్ సీఐగా నియమిస్తూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆయన శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరుల ద్వారా రూరల్ ప్రజలకు తెలియజేయడమేమనగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏవైనా సమస్యలు అంటే నేరుగా సంప్రదించవచ్చన్నారు. అంతేకాకుండా మీ గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే అదే విధంగా అనుమానస్పద వ్యక్తులను గుర్తించిన వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని ఆయన కోరారు. రూరల్ సర్కిల్ పరిధిలోని గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు పాల్పడుతున్నట్లుఅయితే వారి వివరాలు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

# బద్వేల్ బాలికల పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో మల్లేశ్వరి

## విద్యార్థులకు అందజేసే మిడ్ డే మీల్స్ కార్యక్రమాన్ని పరిశీలన

## చెత్తను తొలగించకపోవడంతో దుర్గంధ భరితమైన వాసన వస్తున్నట్లు ఉపాధ్యాయులు ఫిర్యాదు..

## వెంటనే స్పందించిన ఎంపీడీవో మునిసిపల్ అధికారులకు తెలియ జేయడంతో చెత్త తొలగించిన మున్సిపాలిటీ సిబ్బంది..





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ బాలికల పాఠశాలను ఎంపీడీవో మల్లేశ్వరి గురువారంసందర్శించారు. ఆమె పాఠశాలలో విద్యార్థులకు అందించే పోషక ఆహారాలకు సంబంధించిన మిడ్ డే మీల్స్ కార్యక్రమాని పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని లో భాగంగా విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారమైన పదార్థాలను అందజేస్తున్నారా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బందిని పాఠశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కోరగా ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణము నందు ఎక్కడ చెత్త అక్కడే పేరు కొని పోవడం మున్సిపల్ సిబ్బంది చెత్తను తొలగించకపోవడంతో దుర్గంధ భరితమైన వాసన వస్తున్నట్లు ఉపాధ్యాయులు ఎంపీడీవోకు తెలపగా వెంటనే స్పందించిన ఎంపీడీవో మల్లేశ్వరి మున్సిపల్ అధికారులకు పాఠశాల ఆవరణంలో చెత్తను తొలగించాలని విషయం వివరించడంతో వెంటనే మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పాఠశాల ఆవరణంలోని పేరుకుపోయినచెత్త ను మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బంది వెంటనే తొలగించడం చెత్తను తొలగించిన ప్రదేశంలో బ్లీచింగ్ పౌడర్ చల్లి విద్యార్థులకు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా చర్యలు చేపట్టడంతో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ పద్యాలు ఎంపీడీవో మల్లేశ్వరి కి అభినందనలు తెలిపారు.

# శివాలయంలో వైభవంగా వినాయక చవితి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వరాలయంలో గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని కమిటీ అధ్యక్షుడు మారెళ్ల మల్లికార్జున రావు తెలిపారు. గురువారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో ఆయన కమిటీ సభ్యులతో కలిసి ఈ విషయమై ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా అగస్త్యేశ్వరాలయంలో గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో తొలి సారి గణేష్ ఉత్సవాలు నిర్వహించామని, ప్రస్తుతం 49వ సంవత్సరం ఉత్సవాలలో భాగంగా తొలి రోజు వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆపరేషన్ సింధూర్ విజయ గణపతి ప్రాణ ప్రతిష్ఠ, మధ్యాహ్నం చిత్రలేఖనం పోటీలు, రాత్రి దైవ భక్తి గీతాల పోటీలు, రెండవ రోజు మధ్యాహ్నం క్విజ్ పోటీలు, శ్రీమన్నారాయణ కోలాట భక్తబృందం, 3వ రోజు మధ్యాహ్నం ముగ్గుల పోటీలు, రాత్రి గరుడ గమన కోలాట భక్తబృందం వారి కోలాటం, 4వ రోజు మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం వేదాంత గీత శివం ఫౌండేషన్ అధ్యక్షులు గురు దక్షిణామూర్తి ఉపాసకులు ఆచార్య అభినవ శంకరానంద స్వాముల వారి ధార్మిక ప్రవచనం, 5వ రోజు తిరుమంజన సేవ, సాయంత్రం స్టార్ మహిళ, క్విజ్, రాత్రి గణపతి లడ్డూ లక్కీ డిప్ ద్వారా లడ్డూ పంపిణీ, సోమవారం 6వరోజు నిమజ్జనం కామనూరు గోశాల వద్ద కుందూ నదిలో నిమజ్జన గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి అట్లా నరసింహారెడ్డి, కోశాధికారి తెల్లాకుల వీర సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు చంద్ర గుప్తా, చంద్రశేఖర్ లింగయ్య, సహాయ కార్యదర్శి రాంపుల్లయ్య, దొంతు ఓబులేసు, నిర్వాహక కార్యదర్శులు టి. సుధీర్ నాయుడు, గోనా ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్, సేతు రావు, ఆహ్వాన పత్రిక కన్వీనర్లు వజ్రం శెట్టి రమేష్ బాబు, సురేష్, సుబ్బారావు, సభ్యులు సురేంద్ర, సుబ్బారామయ్య, శివశంకర్ రెడ్డి, వీరదేశిక్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతి తప్పనిసరి ఎస్.ఐ.తిమోతి

**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలో రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని, వినాయక ఉత్సవ మండప నిర్వాహకులు సింగిల్ విండో విధానం ద్వారా, ఆన్ లైన్లో అనుమతులు పొందడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ రూపొందించిన. వెబ్ సైట్ గణేషటసావ్.నెట్ ను రాష్ట్రవ్యాప్తంగా అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందని ఎస్సై తిమోతి తెలిపారు కలసపాడు మండలంలోని ప్రజలు వినాయక ఉత్సవ మండప నిర్వాహకులు ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకుని నిరభ్యంతర పత్రం పొందవచ్చని తెలిపారు. మండప నిర్వాహకులు అనుమతులు కోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ పోలీసులు మండపాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వినాయక ఉత్సవ మండపాలకు క్యూఆర్‌కోడ్‌తో కూడినా (నిరభ్యంతర పత్రం) జారీ చేస్తారని ఎస్.ఐ. తిమోతి తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక ఉత్సవ మండపాలకు మాత్రమే ఈ అనుమతులు అవసరం అని ఎస్.ఐ. తెలిపారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ శిక్షణ విజయవంతం

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని కడప లో గురువారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,కడప ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు విజయవంతమైంది.సిపిసిబి అనుమతించిన ప్రొడ్యూసర్ రెస్పాన్స్ జెలిటీ ఆర్గనైజేషన్ (190) అయిన హుల్లాడెక్ రీసైక్లింగ్ తో సంయుక్తంగా స్థానిక హోటల్ మానసా ఇన్ లో జరిగింది.ఈ సందర్భంగా పర్యావరణ ఇంజనీర్ సుధ కురుబ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన పరిశ్రమలు, ఆసుపత్రంలు, బ్రాండ్ యజమానులు ఈ వేస్ట్ (మేనేజ్మెంట్) రూల్స్ 2022 ప్రకారం సుస్థిరమైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పారవేసే విధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రస్తుత ఈ-వేస్ట్ పరిస్థితి గురించి వివరించారు. సక్రమ్ రీసైక్లింగ్ పల్ల ఉండే పర్యావరణ, ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కడప ప్రాంతీయ కార్యాలయం జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చాంద్ బాషా,పరిశ్రమలు, ఆసుపత్రులు, వివిధ ప్రభుత్వ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి : సీఐ కృష్ణారెడ్డి



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని చెన్నూరు సీఐ కృష్ణారెడ్డి అన్నారు.గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్నిమతాల గ్రామ పెద్దలు, శాంతి కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో సీఐ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందివాలన్నారు. ముందస్తుగా మండపాలు ఎక్కడ నిర్వహిస్తున్నారనే సమాచారం ఇవ్వాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. విగ్రహ కమిటీ వారు విగ్రహం ఏర్పాటు నుండి నిమజ్జనం వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మైక్ సౌండ్,మంటపము నిర్మాణాలు ప్రజలకు,ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ముందస్తుగా మండపాలు ఎక్కడ నిర్వహిస్తున్నారనే సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్,విద్యుత్ శాఖ అధికారులు సూచనలు నియమ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విగ్రహాల వద్ద ఎలాంటి అల్లర్లు, ఘర్షణలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత కమిటీ నిర్వాహకులదేనన్నారు.

# ఘనంగా రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్‌లు ప్రమాణ స్వీకారం



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** కడప జిల్లా చాపాడు మండలం అల్లాడుపల్లి సహకార సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం చాపాడు మండల అల్లాడుపల్లి టీటీడీ కల్యాణ మండపంలో నూతన రైతు సహకార సొసైటీ చైర్మన్ గా మార్తల నరసింహారెడ్డి, డైరెక్టర్ లుగా మేకల సుదర్శన్, వీరారెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా మైదుకూరు సిండికేట్ సేవా సహకార సొసైటీ చైర్మన్ గా పాశం మారుతీ, డైరెక్టర్ లుగా కొండారెడ్డి, నరసింహులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య ఆథితులుగా మల్లెల లింగారెడ్డి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికే నామినేటెడ్ పదవులు రావడం గర్వించదగ్గ విషయమని పార్టీ కోసం కార్యకర్తల కోసం నూతన చైర్మన్లు చాలా కష్టపడ్డారని అందుకే పార్టీ గుర్తించి వారికి పదవులు కట్టబెట్టిందన్నారు. అంతేకాకుండా రైతులకు ఎరువులు విత్తనాలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం అందజేసే వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.టీడీపీ రైతులను ఎప్పటికీ మర్చిపోదని రైతులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు.తర్వాత నూతన చైర్మన్లను ఎమ్మెల్యే అభినందించారు. చాపాడు మండలంలోని వివిధ గ్రామాలనుండి వచ్చిన నాయకులు అదేవిధంగా మైదుకూరు మండల కార్యకర్తలు నూతన చైర్మన్లను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ.పి రవీంద్ర, ద్వార్సల గురివిరెడ్డి, మునిశేఖర్ రెడ్డి,పల్లవోలు ప్రభాకర్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటసుబ్బయ్య మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ సాధనకై మహాధర్న

**కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్**




**తొండూరు మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు సాధనకై మహాధరణ జయప్రదం చేయాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఫారం ఆధ్వర్యంలో తొండూరు మండలం సంతకోవూరు గ్రామంలోని జడ్పీహెచ్చీ హై స్కూల్ నందు ధర్నా పోస్టర్ సంఘం నాయకుల ఆవిష్కరించడం జరిగినది.అనంతరం 2003-డిఎస్సి టీచర్స్ ఫారం జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వర్రెడ్డి మాట్లాడుతూ 2003 డిఎస్సి లో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57లో జారీ చేయడం జరిగినది. ఆ విధంగానే అన్ని రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ ఉన్నారు. ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో మాత్రం నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వాలు అమలు చేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో అనుసరించి అర్హత కలిగిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజయవాడలో ఈనెల 25న నిర్వహించే మహా ధర్నాలో సెప్టెంబర్ 2004 ముందు నోటిఫికేషన్ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొని మహాధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్ విడుదలలో 2003 డిఎస్సి టీచర్స్ ఫారం పులివెందుల నియోజకవర్గం కన్వీనర్ ఎంవి రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు వారణాసి రాములమ్మ 85వ ఆరాధన మహెూత్సవాలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామంలో అవధూత శ్రీ వారణాసి రాములమ్మ 85వ ఆరాధన మహెూత్సవాలను నేడు శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు విశ్వనాథరావు తెలిపారు. వారు మాట్లాడుతూ గొప్ప మహిమా నితురాలై భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారమై విరజల్లుతున్న శ్రీ వారణాసి రావులమ్మ ఆరాధన మహెూత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తల్లి ఆశీస్సులు పొందాలని వారన్నారు.. వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ ఇంజనీర్‌గా జి.సురేష్ బాబు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపల్ ఇంజనీరు గా సి. సురేష్ బాబు గురువారం బాధ్య తలు చేపట్టినట్టు మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల ముందుగా మున్సిపల్ కమిషనర్ రాము డుకు ఇంజనీర్ సురేష్ పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంజనీర్ సురేష్ మాట్లాడుతూ పులి వెందుల మున్సిపాలిటీ పరిధిలో ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నటువంటి సమస్యల పట్ల ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడతానని తెలియజేస్తూ,మున్సిపల్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది ఇంజనీర్ సురేష్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే అఖండ మెజారిటీతో గెలిపించాయి

**పులివెందుల జడ్పీటిసి మారెడ్డి లతా రెడ్డిని అభినందించిన సీఎం చంద్రబాబు**

**2029 టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** అభివృద్ధి సంక్షేమ పథకాలే తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాయన్న ముఖ్యమంత్రి చంద్రబాబుపులివెందుల జడ్పీటిసి మారెడ్డి లతా రెడ్డిని సీఎం చంద్రబాబు అభినందించారు .తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆంధ్రప్రదేశ్ ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నటువంటి నారా చంద్రబాబు నాయుడు ని ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో పులివెందుల మరియు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎలక్షన్స్ లో అత్యధిక మెజారిటీ సాధించి ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గం లో వైసీపీ పార్టీకి డిపాజిట్ కూడా రాకుండా చేసినటువంటి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లి, రాబోయే రోజుల్లో ప్రతి ఎలక్షన్లలో ప్రతి కార్యకర్త, నాయకుడు కలిసికట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి 2029 గెలుపే లక్ష్యంగా పని చేయాలని, కార్యకర్తలకు, నాయకులకు చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేస్తూ, పులివెందులలో వైసిపి పార్టీకి డిపాజిట్లు కూడా రాకుండా చేసినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులను ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ,కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవితమ్మ మరియు పులివెందుల నియోజకవర్గ అబ్జర్వర్ సామకోటి ఆదినారాయణ తదితరులు .పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగ మండపాల, నిమజ్జనాలకు అనుమతులు తప్పనిసరి

**వినాయక నిమజ్జనం కమిటీలతో సమావేశం**

**కలమల్ల ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి**



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : వినాయక చవితి పండుగ , మండపాలకు , నిమజ్జనం ఏర్పాటు పోలీసులకు అనుమతులు తప్పనిసరి అని కలమల్ల ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని అన్నారు. పోలీసులు, విద్యుత్ శాఖ అధికారుల అనుమతి లేనిదే విగ్రహ ఏర్పాటు చేయరాదు అన్నారు. మంటపాల వద్ద, ఊరేగింపు లో డీజే నిషేధం.. మద్యం సేవించరాదని సూచించారు. రాత్రి సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లో అధిక శబ్దంతో పాటలు పెట్టరాదు అన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ కు అంతరామం లేకుండా నిర్వాహకుల సమక్షంలో వినాయకుని మండపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. విగ్రహాల వద్ద ఎటువంటి అల్లర్లు, గొడవలు జరగకుండా నిర్వాహకులదే బాధ్యత అని సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారుల అనుమతి తీసుకొనే విగ్రహాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

# ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

**- విధ్యార్థులకు మానసిక ధైర్యం చాలా అవసరం**

**- వివిధ విధ్యార్థి సంఘాల నాయకులు**




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని, విద్యార్థులకు మానసిక ధైర్యం చాలా అవసరమని వివిధ విధ్యార్థి సంఘాల నాయకులు అన్నారు. గురువారం ఇడుపులపాయలోని ఒంగోలు క్యాంపస్ పియూసి-2 విధ్యార్థి నరసింహ నాయుడు మృతదేహాన్ని పరిశీలించారు. ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లలో తరచూ ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. విధ్యార్థులు ఎవరైనా మానసికంగా ఇబ్బంది పడితే అధ్యాపకులు, కుటుంబ సభ్యుల సహాయం తీసుకోవాలన్నారు. టిఎన్ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, నాయకులు భరత్ సింహ, సిద్ధార్థ్, మహేష్, అబ్దుల్, మధు, సిపిఐ నాయకుడు బ్రహ్మం, పిఆర్ఎస్వైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల మానవతా ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మానవత స్వచ్ఛంద సేవ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ శాంతి ర్యాలీ నిర్వహించారు ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో నాలుగు రోడ్ల కూడలి వరకు శాంతి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు అంతకన్నా ముందు ఎర్రగుంట్ల ఎస్ఐ నాగ మురళి ఎర్రగుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ త్రివిక్రమ రెడ్డి ముఖ్యమంత్రిగా పాల్గొని శాంతిక పోతాలను ఎగురవేశారు అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి శాంతి ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆర్ నాగరాజు, ఎర్రగుంట్ల మండలం మానవతా చైర్మన్ డి. రఘురామిరెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్ వి రమణారెడ్డి,అధ్యక్షులు ఎస్ మధుసూదన్ రెడ్డి కార్యదర్శి జి రాఘవరెడ్డి, ట్రెజరర్ సురేష్, ఉపాధ్యక్షుడు జి ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ జే. మల్లికార్జునరెడ్డి, తిరుపాల్రెడ్డి, సతీష్ కుమార్ మానవత కుటుంబ సభ్యులు,కె.రామ సుబ్బారెడ్డి, కె.రామ్మోహన్ రెడ్డి, వి. నారాయణరెడ్డి ఎల్ఐసి నారాయణరెడ్డి, శ్రీరాములు సాంబశివారెడ్డి రామ గోవిందరెడ్డి, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, జి.ఓబయ్య రిటైర్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, రామ్ లక్ష్మణ్



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.త్రివిక్రమ్ రెడ్డి, అధ్యాపక బృందం బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, టీ చంద్ర ఓబుల రెడ్డి, ఉపాధ్యాయుల బృందం పోలీస్ సిబ్బంది ఇంటర్, బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంటలలో మెలుకులపై రైతులకు శిక్షణ

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మండల పరిధి లోని తిప్పలూరు గ్రామం లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి సహకారం తో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం లో జిల్లా వనరుల కేంద్రం ఎ డి ఎ ఎస్ అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ భూసార పరీక్షలు మరియు నేల ఆరోగ్య పరిరక్షణ గురించి వివరించారు. భూసార పరీక్షలను అనుసరించి ఎరువులను వాడుకోవడం వలన పెట్టుబడి ఖర్చులు తగ్గించు కోవచ్చు అని తెలిపారు.ఘన జీవామృతం మరియు ద్రవ జీవామృతం లని పంటలలో వాడుకోవడం వలన పర్యావరణ కాలుష్యం ని తగ్గించి భూసారాన్ని పెంచవచ్చు అని తెలిపారు. బీజామృతం తో విత్తనశుద్ది చేసుకోవడం వలన విత్తనం ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను నివారించ వచ్చు అని వివరించారు.కాలానికి అనుగుణంగా వ్యవసాయ పద్దతులను కూడా మార్చుకోవాలని అప్పుడే అధిక దిగుబడులకు ఆస్కారం ఉంటుంది అని రైతులకు సూచించారు, కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ వి నరసింహా రెడ్డి గారు మాట్లాడుతూ పంటలలో అధిక యూరియా వాడకం వలన పంటలకు చీడ పీడలు ఎక్కువ వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది అని కావున యూరియా వాడకం ని తగ్గించాలని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం ఒకే పంట సాగు చెయ్యకుండా ఇతర పంటలను కూడా సాగు



చేస్తూ పంట మార్పిడి ని చేపట్టడం వలన ఒకే పంటలో వచ్చే చీడ పీడలను నివారించవచ్చు అని తెలిపారు, అలాగే శనగ మినుము పంటలలో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్దతులను గురించి వివరించారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి సుచిత్ర గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్దతులను గురించి సమగ్ర పోషక యాజమాన్యం గురించి వివరించారు మండల వ్యవసాయ అధికారి సుజన గారు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామంలో పంట నమోదు కార్యక్రమం జరుగుతుంది అని ఈ ఖరీఫ్ సీజన్లో పంట సాగు చేసిన ప్రతి రైతు కూడా తప్పనిసరిగా సరిగా ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని సూచించారు.

## సాయినాథునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో శ్రావణమాసం గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళ హారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించాటూరు . ఈ సందర్భంగాఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహ కారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పియూసి-2 విద్యార్థి మృతి బాధకరం

### ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలి



వేంపల్లె మేజర్‌న్యూస్ : ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ పియూసి-2 విద్యార్థి నరసింహా నాయుడు మృతి చాలా బాధాకరమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ధృవకుమార్ రెడ్డి అన్నారు. విషయం తెలుసుకున్న ఆయన ఆత్మహత్యకు గల కారణాలను తోటి విద్యార్థులు, ట్రిపుల్ ఐటీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యాంపస్ లో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని, ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు చూడాలని కోరారు. ట్రిపుల్ ఐటీ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : కడప జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (యస్. పి) మరియు కర్నూల్ రేంజ్ డీఐజీ ఆదేశాల మేరకు, యం. నాగభూషన్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చింతకొమ్మదిన్నె యూ/జి. పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.చార్జ్ తీసుకున్న అనంతరం, నాగభూషన్ మాట్లాడుతూ, "ప్రజల భద్రతకు మా శాఖ కట్టుబడి ఉంటుంది. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, ,ప్రజాసేవ మా ప్రధాన బాధ్యతలు," అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు పాల్గొని నాగభూషన్ గారికి శు భాకాంక్షలు తెలిపారు.మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన నాయకత్వం మరింత బలాన్ని కలిగిస్తుందనే నమ్మకంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పుట్టాసుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిరసవంచ పంచాయతీలో లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం భూమి పూజ నిర్వహించారు . ఈ కార్య క్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి,ఎస్ఆర్ శ్రీనివాసుల రెడ్డి,పోల్ రెడ్డి,వేల్పుల భాస్కర్,తదితరులు పాల్గొన్నారు . అలాగే మా గ్రామంలో డ్రైనేజీ ,రోడ్డు సమస్య ఉందని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రణాళిక సిద్ధం చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను మండల తెలుగుదేశం నాయకులను సాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మహిళలు ,టిడిపి కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## కడప ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థిని శ్రేయ శరత్ కృష్ణన్‌కు ఐ సి ఎం ఆర్ ప్రాజెక్టులో ప్రాతినిధ్యం



రిమ్స్, కడప మేజర్‌న్యూస్ : కడప ప్రభుత్వ వైద్య కళాశాల అనాటమీ విభాగానికి చెందిన ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థిని శ్రేయ శరత్ కృష్ణన్ భారత ప్రభుత్వ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ( ఐ సి ఎం ఆర్ ) ప్రాజెక్టులో ఎంపిక కావడం గర్వకారణం.ఈ ప్రాజెక్టుకు ఆమెకు గైడుగా ప్రొఫెసర్ అండ్ హెచ్.ఓ.డి డాక్టర్ మారుతీ రామ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సోఫియా వ్యవహరించారు. శ్రేయ ఎంపికకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జమున గారు అభినందనలు తెలియజేశారు.ఇది కళాశాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, బయో కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ అండ్ హెచ్.ఓ.డి డాక్టర్ లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టిద్దాం




కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం రాబోవు వినాయక చవితికి మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలని పర్యావరణ కాలుష్య నివారణకు అందరం పాటు పడదామని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే పోస్టర్ ను గురువారం నాడు కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ చాంబర్లో పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలన్నారు.వాతావరణ కాలుష్యం కారణంగా వాతావరణం లో మార్పులు సంభవిస్తూ వస్తున్నాయన్నారు.ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ వలన నీటి కాలుష్యం ఎక్కువగా జరిగే ప్రమాదం ఉందని అందరం పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘం వారికి అభినందనలు తెలిపారు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ వద్దు మట్టి గణపతి విగ్రహాలు ప్రతిష్టిద్దాం అన్నారు. రాబోవు వినాయక చవితి పండుగను కుల, మతాలక తీతంగా ఐకమత్యంగా జరుపుకోవాలని అన్నారు.ఇప్పటికే పర్యావరణ కలుస్తాం అనేక రూపాలలో కలుషితం అవుతుందని అన్నారు. ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ గణపతి విగ్రహాలు పాడటం చేత నీటిలో కరగడం చాలా రోజులు పడుతుందని కాలుష్యం ద్వారా నీటిలోని జీవరాసులు చేపలు వంటివి చనిపోయే ప్రమాదం ఉందని వైద్యులు నిపుణులు అనేక సందర్భాలలో చెబుతున్నారని అన్నారు.పర్యావరణ పరి రక్షణ కోసం డివైఎఫ్ఐ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## చిరంజీవి స్ఫూర్తితో రక్తదానం చేసిన మెగా అభిమానులు




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక జిల్లా ఆస్పత్రిలో మెగా అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ కె. గోపాల్ పాల్గొని మాట్లాడుతూ రక్తదానం, నేత్ర దానం తో ఎంతోమందిని కాపాడేలా కృషి చేసిన చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలు సందర్భంగా ఆయన స్ఫూర్తితో మెగా అభిమానులు రక్తదానం చేయటం ఆనందకరమన్నారు. మెగా అభిమానులు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు, మరియు మెగా అభిమానులు, షరీఫ్ టైర్స్, చంద్రధర్, హిమమ్ , బాబు రావు,మధు, కొత్తపల్లి శంకర్ ,రాజు ,రాము, రమేష్ హర్షవర్ధన్, శేఖర్, నంద మెగా శ్యామ్, చెన్న రవి, పల్లా రఘు, హరి ,రాజారెడ్డి , చిన్న, పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### హెచ్ఐవిని నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిది




**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆదేశాల మేరకు అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఐ ఈ సి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన రాష్ట్రస్థాయి క్యాంపెయిన్ ను స్థానిక రవణప్ప సత్రం హై స్కూల్ లో కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీడీయస్ ప్రాజెక్టు మేనేజర్ వలి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష విడాలని ముఖ్యంగా యువతకు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని అలాగే హెచ్ఐవి అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని కొనియాడారు. హెచ్ఐవి ని నిర్మూలించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని హెడ్ మాస్టర్ చెంద్రశేఖర్ రావు గారు చేప్పారు అలాగే ఈ కార్యక్రమానికి విశ్వనాత్, నాగిన్ బాషా, వల్లి, పుష్ప రాజు, శాంత కుమారి, మేరీ అలాగే సీడీయస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు డాక్యుమెంట్ల ధృవీకరణకు హాజరుకావాలి

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** గత సంవత్సరం డిసెంబర్ ఈ సంవత్సరం జనవరి నెలలలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డి.టి.సి)లో నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరైన అభ్యర్థుల్లో, సివిల్ మరియు ఏపీఎస్పీ విభాగాల్లో ఎస్ సి టి, పి సి, లుగా తుది రాత పరీక్షలో ఎంపికైన పురుషులు, మహిళా అభ్యర్థులు, 25 వ తేదీ సోమవారం, 26 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 వ తేదీన హాజరు కావలసిన హాల్ టికెట్ నెంబర్ 4001160 నుండి 4206930 వరకు అభ్యర్థులు హాజరు కావాలన్నారు, 26 వ తేదీన హాజరు కావలసిన హాల్ టికెట్ నెంబర్ 4214369 నుండి 4504602 వరకు అభ్యర్థులు హాజరు కావాలన్నారు, అభ్యర్థులు కింది సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు, 1) అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషనుతో జతపర్చిన ధృవీకరణ పత్రాలు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్. 2) పై అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, 3) ఇటీవల తీయించిన ఆరు పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. 4)తదుపరి హాజరైన అభ్యర్థి అటెస్టేషన్ ఫారం నందు పూర్తి వివరాలు పొందుపరిచిన తర్వాత గెజిటెడ్ అధికారితో ధృవీకరణ చేయంచడం తప్పనిసరి. అని తెలిపారు,



# జన సురక్ష స్కీంపై అవగాహన

### పెద్దన పాడు గ్రామంలో ఎస్బిఐ ఆధ్వర్యంలో స్కీములపై అవగాహన




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామంలో ఎస్బిఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) వారు ప్రవేశపెడుతున్న జన సురక్ష స్కీం పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగుంట్ల ఎస్బిఐ రీజినల్ మేనేజర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఖాతాదారులకు రైతులకు, మహిళలకు ,ఉపయోగపడే విధంగా స్కీములో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రధానంగా పీఎంజెజెబివై, పిఎంఎస్బి వై, ఏపీవై ల స్కీములతో పాటు డ్వాక్రా మహిళలకు సంబంధించి పొదుపు సంఘాల ద్వారా విరి విరిగా రుణాలు అందిస్తున్నామన్నారు అంతేగాక రైతులకు క్రాప్ లోన్లు కూడా అధికంగా ఎస్బిఐ ద్వారా ఇస్తున్నామన్నారు. కావున ఖాతాదారులందరూ ఎస్బిఐ ద్వారా స్కీములు పై అవగాహన కలిగి ఉండి స్కీములను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మురళీకృష్ణ రెడ్డి, ఎర్రగుంట్ల ఎస్బిఐ చీఫ్ మేనేజర్ రామారావు, ఫీల్డ్ ఆఫీసర్ సతీష్ కుమార్, వెలుగు సిసి సురేష్ కుమార్ లతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించడం చాలా దారుణం

### రాష్ట్రవ్యాప్తంగా 1,లక్ష 8,000 పింఛన్లు తొలగింపు - వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని పులివెందుల నియోజ కవర్గం వైఎస్ఆర్సిపి దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి తీసుకున్న పింఛన్లు కూడా ఎందుకు రి వెరిఫికేషన్ చెయ్యవలసిన అవసరం ఏముంది అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రకాల దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లు ఈ సంవత్సరం జనవరి నుండి రి వెరిఫికేషన్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే అయితే ఈనెల 10వ తేదీ నుంచి సచివాలయ పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లు ఇచ్చారు అని ఇందులో రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 8000మంది పింఛన్లు తొలగించారని అన్నారు. ఎంతోమంది అనర్హులు సైతం అర్హులుగా ధ్రువీకరించినట్లుగా నోటీసు అందజేశారని అన్నారు. మరి కొంతమంది తాత్కాలిక సదరం సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది ని. దీనివలన వచ్చే సెప్టెంబర్ నుంచి వీరికి పెన్షన్ తొలగించడం జరుగుతుంది అని చాగలేటి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన దివ్యాంగులు పింఛన్లు ఇస్తాము అని చెప్పిన కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా అర్హత కలిగిన ఎంతోమంది దివ్యాంగుల పింఛన్లు తొలగించడం తీవ్ర అన్యాయం అని అన్నారు. రీ అసెస్మెంట్ ను నిష్పక్షపాతంగా జరిపి అర్హులైన వికలాంగులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులకు అందని పక్షంలో ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో. సునీల్,చాగలేటి రామసుబ్బయ్య కు ప్పాలపల్లి ఈశ్వర్. వీర పుల్లయ్య ప్రసాద్ పాల్గొన్నారు

# నేడు అంబకపల్లె గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలు

### వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు. ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న అంబకపల్లె



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలకు గ్రామ పెద్దలు ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించన్నారు. అంబకపల్లె గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గడచిన రెండేళ్లుగా ఈ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మూడవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి గంగమ్మకు ప్రత్యేక పూజాలు కుంకుమార్చన, అభిషేకంతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించనున్నారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించనున్నారు. అనంతరం భక్తుల కు భోజనాలు భారీగా ఏర్పాటు చేశారు, ప్రత్యేకంగా భజనలు ఆకట్టు కోనన్నాయి,, ఇప్పటికే అంబకపల్లె ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ వేడుకలను పురష్కరించుకుని బంధువులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన కుటుంబీకుల రాకతో గ్రామం సందడిగా మారింది.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైభ వంగా సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ



**బద్వేల్ (బి కోడూర్ )మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని బి.కోడూరు మండలం మేకవారిపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గురువారం వేద పండితుల మంత్రోచ్చారణ తో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి, హెచ్ఎం తులసి రామకృష్ణ నేతృత్వంలో గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థుల సహకారంతో బ్రహ్మశ్రీ కనుమళ్ళ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఘనంగా పూజలు చేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. సరస్వతి విగ్రహ స్థాపనకు ,పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని స్థానిక ప్రజలుఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజశేఖర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ దాదన శేఖర్ రెడ్డి,మేకవారిపల్లె నీటి సంఘం అధ్యక్షులు సిద్ధు వెంకట సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు పెద్దిరెడ్డి లక్ష్మీ నరసారెడ్డి,బోరెడ్డి శేషారెడ్డి మరియు టిడిపి యువనాయకులు పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి, రచయిత ఉదయ గిరి శ్రీనివాసులు,పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు,విగ్రహానికి సహకరించిన దాతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గురు సాక్షాత్ పరబ్రహ్మ

### తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువు. - విద్యార్థి సంఘాలు నిజానిజాలు తెలుసుకోవాలి - తల్లిదండ్రుల సూచన

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండల కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల వివిధ పత్రికలు, ప్రసార మాధ్యమాలు, విద్యార్థి సంఘాల ద్వారా హల్చల్ అవుతున్న ఓ చిన్న సంఘటనపై విషయం ప్రభుత్వ అధికారుల వరకు వెళ్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకునేంత స్థాయికి వెళ్ళటం గమనార్హం. తల్లి, తండ్రి, గురువు, దైవం. అన్న సూక్తి పూర్వపు రోజుల్లో బాగా వినిపిస్తుండేది.. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుత సమాజంలో ఉపాధ్యాయుల తీరు మార్చుకుంటే బాగుంటుందే మో అన్న భావన ప్రస్తుతం కలుగుతుండటం సహజం. ఉపాధ్యాయుడు తమ విద్యార్థులను తమ బిడ్డల్లా చూసుకుంటూ , మా ద్వారా సమాజానికి ఉపయోగపడే ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆశిస్తూ, కొన్ని తప్పనిసరి పరిస్థితులలో విద్యార్థిపై కటువుగా ప్రవర్తించటం సహజం.. అంతేకానీ విద్యార్థులపై వ్యక్తిగత కక్షలంటూ వారికి ఉండవు. ఇక వివరాల్లోకి వెళితే,, కొద్ది రోజుల క్రితం ఒకరిద్దరు విద్యార్థులు కళాశాలలో ప్రార్థన సమయానికి ఆలస్యంగా రావడం, అందులో ప్రార్థన గీతం సమయం మధ్యలో ప్రవేశించడంతో కేవలం క్రమశిక్షణలో భాగంగా వారిని తమ కార్యాలయంలోకి పిలిపించుకొని మందలించటం, సి.సి ఫుటేజ్ లో నిక్షిప్తమైన ఆ దృశ్యాన్ని కళాశాల సిబ్బంది లోని వ్యక్తులు బయటకు పంపి దానిని పెద్ద ఇష్యూ గ చిత్రీకరించటం,ఈ విషయం అంతా ఉన్నత స్థాయి అధికారుల వద్దకు చేరి చివరకు కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకునే




స్థాయికి వెళ్ళటంతో, విషయం తెలుసుకున్న బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం నాడు కళాశాలకు చేరుకొని తామెవ్వరం ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోమని ఎవరికీ చెప్పలేదని, కొన్ని ప్రసార మాధ్యమాలు, విద్యార్థి సంఘాలు ఈ విషయాన్ని పెద్ద తప్పుగా తీసుకొని ప్రిన్సిపల్ ను అవమానించడం బాధాకరమని పిల్లలు తప్పు చేస్తే వారిని సక్రమ మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని దయచేసి ఈ విషయాన్ని ఇంతటితో విరమించుకుంటే బాగుంటుందని పేర్కొనటం గమనార్హం..

# గణేష్ మండపాల ఏర్పాటుకు.. పోలీసుల అనుమతి తప్పనిసరి

**మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి – నిర్వాహకులు సహకరించాలి**

**– ఓబులేసు సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్న చౌకు**



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వారంతా గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల ఇచ్చిన వెబ్ సైట్ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓబులేసు తెలిపారు, తన కార్యాలయంలో గురువారం సూర్య ప్రతినిధితో మాట్లాడారు, వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టామన్నారు, అనుమతులు ఉంటేనే మండపాలలో గణనాథులను ప్రతిష్టించాలని స్పష్టం చేశారు, చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరము దాదాపు 80 మండపాలకు అనుమతులు ఇచ్చామన్నారు, ప్రస్తుతం మండపాలలో వినాయకులను ప్రతిష్టించే వారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వీటికి ఎటువంటి చలానాలు కట్టనవసరం లేదని సిఐ స్పష్టం చేశారు, పోలీసు స్టేషన్ పరిధిలో ఇప్పటికే మండపాల నిర్వాహకులకు సూచిస్తున్నట్లు వెల్లడించారు, కొత్తగా కాలనీలు వీధుల్లో ప్రతిష్టించే వారు తప్పనిసరిగా పోలీసు స్టేషన్ నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు, మండపాలను వేసే వారు ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, మండపాలకు విద్యుత్ కనెక్షన్ల కోసం విద్యుత్ శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు, శరన్నవరాత్రుల అనంతరం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో తగు జాగ్రత్తలను తీసుకోవాలని వారు సూచించారు, వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహిస్తూ ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు, వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని సిఐ ఓబులేసు కోరారు, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు, గణేష్ మండపాల నిర్వాహకులు తమ మండపాలలో 24 గంటలు పాటు అందుబాటులో ఉండాలన్నారు,

వినాయక ప్రతిమలను ప్రతిష్టించిన సమయం నుంచి నిమజ్జనం పూర్తి అయ్యేవరకు నిబంధనలు తూ, చా తప్పకుండా పాటించాలన్నారు, ఉత్సవ కమిటీలు పోలీసులు నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ శాంతియుతంగా ఉత్సవాలు జరిగేలా సహకరించాలన్నారు, ట్రాఫిక్ కు, భక్తులకు, సామాన్య ప్రజలకు అంతరాయం జరగకుండా చూసుకోవాలన్నారు, మండప నిర్వహకులు పూర్తి బాధ్యత తీసుకోవాలని తెలిపారు, డీజే సిస్టంల కారణంగా వృద్ధులకు పిల్లలకు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున గణేష్ ఉత్సవ సమితి వారు సహకరించాలని అన్నారు, డి జె లకు ఎలాంటి అనుమతి లేదన్నారు, మండపాల వద్ద ఇతరులకు ఇబ్బంది కలగకుండా సౌండ్ బాక్స్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు, మండపాల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని అలాగే వినాయక మండపాల వద్ద గాని ఊరేగింపుల్లో గాని ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చిన్న చౌక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓబులేసు తెలిపారు,

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**వేముల మేజర్‌న్యూస్ :** విద్యార్థులు తమ విద్యాభ్యాసం నుంచి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ముఖ్యంగా ప్రభుత్వం పిల్లల సహాయార్థం ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను ఉపయోగిం చుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా తెలిపారు. గురు వారం ఉదయం చాగలేరు,దుగ్గన్నగారిపల్లి లో ఉన్నటువంటి స్కూల్ నందు విద్యార్థులకు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై గురించి అవ గాహన కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకి స్కూల్లో గాని సమాజంలో గాని తమకు ఎదురవుతున్న ఏమైనా సమస్యలను 1098 తెలపడం ద్వారా వెంటనే సంబందిత ప్రభుత్వ అధికారులు స్పందించి ఆ సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని విద్యార్థులు 1098 నెంబర్ ను ఎప్పుడు అందుబాటులో ఉంచుకొవాలని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ 1098 ను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ఐసిడిఎస్ సూపర్వైజర్ కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జేసుదాసు,రాజారెడ్డి,ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో పండుగలు నిర్వహించుకోవాలి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరం చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ లో గురువారం పీస్ కమిటీ సభ్యులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓబులేసు, ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా సిఐ ఓబులేసు మాట్లాడుతూ రాబోయే పండుగలను కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో జరుపుకోవాలని వారికి సూచించారు, రానున్న పండుగలు శాంతియుతంగా జరిగేలా సహకరించాలని వారికి తెలిపారు, కమిటీ సభ్యులు శాంతి నెలకొల్పడంలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు, అనంతరం ఎస్సై రాజరాజేశ్వరి రెడ్డి పీస్ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ వివిధ మత సమూహాల నడుమ అవగాహన సహకారం పెంపొందించడంలో పీస్ కమిటీ సభ్యులు ముందుండాలన్నారు, ప్రజల్లో సామరస్యము ఐక్యత నెలకొల్పేలా తమ వంతు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎస్సై, రవికుమార్ , పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

# చెన్నంపల్లి గ్రామ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు మోక్షం

**చెన్నంపల్లి అద్దె భవనంలో కొనసాగుతున్న పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో మల్లేశ్వరి.**

**– జనవరి కల్ల నూతన పాఠశాల భవనములు నిర్మిస్తాం.. – బద్వేల్ ఎంపీడీవో మల్లేశ్వరి**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** విద్యార్థుల ఆందోళనతో..చెన్నంపల్లి గ్రామ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు మోక్షం స్పందించిన జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నంపల్లి అద్దె భవనంలోకొనసాగుతున్న పాఠశాలను గురువారం పరిశీలించిన ఎంపీడీవో మల్లేశ్వరి రాబోయేజనవరి నెలలోపూ నూతన పాఠశాల భవనములు నిర్మిస్తాంఅనిబద్వేల్ ఎంపీడీవో మల్లేశ్వరి తెలిపారు. వివరాల్లోకి వెళితే మైదుకూరు రోడ్డు చెన్నంపల్లి ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలవిజయవాడ మైదుకూరు జాతీయ రహదారి 67 విస్తరణలో భాగంగా లో తొలగించబడిన పాఠశాల భవనాలను హైవే సిబ్బంది తొలగించడంతో చెన్నంపల్లి గ్రామంలో హత్య భవనంలో కొనసాగుతున్న పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం ఉండడం అదేవిధంగా అద్దెకు తీసుకున్న భవనం పాతది కావడంతో చదువుతున్న విద్యార్థులకు ఏమైనా ప్రమాదాలు వాటిల్లవచ్చు అని తల్లిదండ్రులు ఆందోళన చెంది ఉన్నత విద్యాశాఖ అధికారులకు పత్రిక రూపంలో మీడియా రూపంలో



అనేక కథనాలు ప్రచురించడంతో ఉన్నత విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు చెన్నంపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాల కు నూతన భవనములు జనవరి మొదటి తేదీ నాటికి నిర్మించి అందుబాటులోకి తెస్తామని బద్వేలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎమ్ మల్లీశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు షామీర్ హుస్సేన్ సాహుపాధ్యాయులు నాగ పార్వతి శారదా దేవి లక్ష్మీ నరసయ్య మరియు పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీ వేణి పాల్గొన్నారు..

## వినాయక చవితి పండుగను భక్తి భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**పులివెందుల డిఎస్పి మురళి నాయక్**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో భక్తి భావంతో జరుపుకోవాలని చట్ట ప్రకారం నడుచు కోవడం మన సమాజానికి మంచిదని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు. సందర్భంగా డి.ఎస్.పి మురళి నాయక్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా పులివెందుల ప్రజలకు పండుగను భక్తి బావ వాతావరణం లో జరుపుకు నేందుకు తగు సూచనలు సలహాలను అందిస్తూ విగ్రహా ఏర్పాటుకు పోలీసు, ఎలక్ట్రిక్ మరియు మున్సిపాలిటీ అనుమతులు తీసుకొని వివాదానికి అవకాశం లేని ప్రదేశంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో పోలీసులు అనుమతించిన ప్రదేశాల్లో మాత్రమే విగ్రహాల నిమజ్జనం చేయాలని, నిమజ్జనం చేయుటకు తీసుకువెళ్లే వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఇతర మతాల సమాజాల భావాలను గౌరవిస్తూ చట్టబద్ధంగా నిషేధించబడిన కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండి వినాయక చవితిని సాంప్రదాయ పద్ధతిలో కుటుంబాలతో ఆనందంగా జరుపుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారికి కఠిన శిక్షలు తప్పవని తెలియజేశారు.

## చిలంకూరులో టీబీ ముక్తి భరత్ అభియాన్‌పై అవగాహన



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలం చిలమకూరు ఐసీఎల్ ఫ్యాక్టరీ కార్మికులకు టీబీ వ్యాధి పై అవగాహన కార్యక్రమాన్ని చిలామకూరు ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డాక్టర్ సాయిచరితారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె టీబీ వ్యాధి టీబీ వ్యాధిగ్రస్తులు దగ్గినపుడు ,తుమ్మినపుడు తుంపర్ల ద్వారా ఒకరినుంచి ఒకరికి వ్యాపిస్తుందని తెలిపారు. ఎవరికైనా వారంకంటే ఎక్కువ దగ్గు వస్తా వుంటే, బరువు తగ్గినా, జ్వరం వాస్తవుంటే టీబీ లక్షణాలని, వెంటనే గల్ల పరీక్ష చేసుకోవాలని తెలిపారు. ఊపిరిత్తితుల క్షయ ప్రమాదకరమని ,సిమెంట్ ఫ్యాక్టరీలో, గనులలో పనిచేసే కార్మీకులు జాగ్రత్తలు పాటించాలని, మాస్క్ ధరించాలని, హ్యాండ్వాషింగ్ చేసుకోవాలని, ఎవరైనా దగ్గినపుడు, తుమ్మినపుడు కర్చీఫ్ ఉపయోగించాలని తెలిపారు. టీబీ నిర్దారణకు టీబీ నాట్ మైక్రో స్కోప్ ద్వారా త్వరగా నిర్ధారించవచ్చని ,టీబీ వ్యాధిగ్రస్థులకు 6 నెలల ట్రీట్మెంట్ ఉండని, పోసకారంకోసం కోసం ప్రభుత్వం రూ .1000 నేరుగా బ్యాంకులో జమ వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ హెల్త్ఎడ్యుకేషనఆఫీసర్ నాగమునిరెడ్డి, టీబీ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ శివశంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాస శివరాత్రి సందర్భంగా గంగా రాజరాజేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామి ఆర్జిత కళ్యాణం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా గురు వారం స్థానిక అగస్త్యేశ్వర ఆలయంలో గంగా రాజరా జేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామి ఆర్జిత కళ్యాణం కన్నుల పండువగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తెల్లవారు జాము నుండి స్వామి వారికి రుద్ర అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చ నలు, ఉదయం ఆరు గంటలకు గోపూజ, గణపతి నవగ్రహ ఉపగ్రహ రుద్ర హెూమాలు, తదనంతరం సాయంత్రం స్వామి వారికి, అమ్మవార్లకు ఆర్జిత కళ్యాణ కార్యక్రమాలు ఘనంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ఆలయ అర్చకులు వేద పాఠశాల గురువు, వారి శిష్య బృందం పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ బదిలీలు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మునిసిపల్ మరియు మునిసిపల్ కార్పోరేషన్ యాజమాన్యముల పాఠశాలలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు అదే యాజమాన్యములలో అంతరజిల్లా బదిలీలకు అనుమతి ఇస్తూ డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ మెమో నెంబర్ ఈ ఎస్ ఈ 02-14/211/2025-ఇ-5-పార్ట్(1), తేదీ :20-08-2025 0 విడుదల చేశారు. తేది.31.07.2025 నాటికి 2 సంవత్సరములు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు ఈ అంతరజిల్లా బదిలీలకు తేది. 21.08.2025 నుండి తేది.24.08.2025 వరకు లీప్ ద్వారా ధరఖాస్తు చేసుకొనవలయును. అంతరజిల్లా బదిలీలకు సంబందించిన మార్గదర్శకాలు, అవసరమయిన ప్రొఫార్మాలు అన్ని వై.యస్.ఆర్. కడప జిల్లా అంతర్జాలము నందు ఉంచడమైనదని వై.యస్.ఆర్. కడప జిల్లా విద్యాశాఖాధికారి డా. యస్. షంషుద్దీన్ తెలియజేయుచున్నారు

## చిరుధాన్యాల సాగు- స్వయం ఉపాధి కల్పనపై అవగాహన కార్యక్రమాలు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** నిర్ణీత కులాల రైతులకు ఉద్యాన తోటలలో చిరుధాన్యాల సాగు శిక్షణ మరియు స్వయం ఉపాధి కల్పన పై ఉద్యాన కళాశాల పులివెందుల అసోసియేట్ టీం డాక్టర్ ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల మండలంలోని ఎద్దుల యేని గ్రామ ఎస్సీ రైతులు మరియు ఇతర పల్లెల రైతులను ఎంపిక చేసి వారికి శిక్షణ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సీ రైతులకు ఉచితంగా పీకేఎం వన్ మునగ మొక్కలను పంపిణీ చేశారు. అదేవిధంగా మునగ విశిష్టతను తెలిపి సంపూర్ణ ఆరోగ్యమునకు మునగ ఎంతో మేలు చేస్తుందని వివరించారు. డాక్టర్ విజయ గోపాల్ అసోసియేట్‌నే మరియు డాక్టర్ శ్రీనివాసులు అసిస్టెంట్ ప్రొఫెసర్ అగ్రికల్చర్ కాలేజ్ తదితరులు వివరించారు. ఈ కార్యక్రమం సంవత్సరం పొడవునా కొనసాగుతుందని ఎంపిక చేసిన రైతులకు జీవన ఎరువులు మరియు చిరుధాన్యాలు అందజేస్తామని తెలియజేశారు. ఉద్యాన అధికారి రాఘవేంద్ర మాట్లాడుతూ రైతులకు అధిక ఆదాయాన్ని తగిన సమయంలో ఇస్తుందని రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల అసోసియేట్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వెంకటసుబ్బయ్య డాక్టర్ రామాంజనేయరెడ్డి, డాక్టర్ శరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి మరియు డాక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ నెట్, సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థులకు అవగాహన



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఇంటర్ నెట్, సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి తెలిపారు. జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం మైదుకూరు మండలం వనిపెంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇన్స్పెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ నెట్ ద్వారా ఎంత మంచి జరుగుతుందో అంతే స్థాయిలో చెడుకు కూడా జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువులు, నైపుణ్యాలు నేర్చుకునే దశలో, సామాజిక మాధ్యమాల వలలో చిక్కుకుంటే భవిష్యత్తు నష్టపోవాల్సి వస్తుందన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎం, సీఎం "ఉద్వాసన "బిల్లులో మోడీ నియంతృత్వ "దుర్వాసన"

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** భారతదేశాన్ని మతోన్మాదం నుండి ఎమర్జెన్సీ పాలన కొనసాగిస్తూ ప్రస్తుతం నియంతృత్వంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కీలుబొమ్మయిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆరోపించారు . కడపలోని తన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు కేవలం ఒక నేరం అభియోగంపై 30 రోజులపాటు అరెస్ట్ అయిన పక్షంలో వారి పదవులు యాంత్రికంగా ఉండవన్న బిల్లును లోక్సభలో తీసుకు రావడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ బిల్లు భారతదేశ రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజా సౌమ్యానికి పూర్తిగా విరుద్ధమైందని ధ్వజమెత్తారు. రాజ్యాంగంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు మూల స్తంభాలుగా ఉన్నాయన్నారు. ఈ చట్టం ద్వారా దేశంలో న్యాయవ్యవస్థ పూర్తిస్థాయి అధికారాలను హరించేందుకు నరేంద్ర మోడీ, హోమంత్రి అమీషా కుట్ర పన్నినట్లు ఆరోపించారు. భారతదేశాన్ని ఓ నియంతలా పరిపాలించేందుకు దొంగ ఓట్లతో దొంగ ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటివరకు న్యాయమూల సూత్రాల ప్రకారం కేవలం నేరం చేసినట్లు కేసు నమోదు అయితే అది రుజువు అయ్యేంతవరకు నిందితుడు నిర్దోషిగా మాత్రమే ఉంటాడన్నారు. కానీ చట్టంగా చేయడానికి ఉద్దేశించిన ఈ బిల్లులో కేవలం నేరారోపణలపై అరెస్ట్ అయితే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి, ప్రధాని, మంత్రులు



దోషిగా పరిగణించబడి పదవి కోల్పోతారని పేర్కొనడం కుట్ర పూరితమన్నారు. ప్రతిపక్షాలు, ఆయా పార్టీల ప్రభుత్వాలను పడగొట్టేందుకే మత విద్వేష పాలకుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ చట్టం తీసుకు వచ్చారన్నారు. ఈ బిల్లులో పేర్కొన్న విధంగా న్యాయవ్యవస్థ లోకి పూర్తిగా జొరబడి న్యాయాధికారాన్ని హరించడమేనన్నారు. రాజ్యాంగం న్యాయ సూత్రాల ప్రకారం వంద మంది దోషులు తప్పించుకున్నప్పటికీ ఒక నిర్దోషికి శిక్ష పడ కూడదని వివరించారు . కానీ కేవలం నేరం ఆరోపణలపైనే శిక్ష వేసేందుకు ఈ ప్రభుత్వం నియంతృత్వ అధికారాలను తీసుకు వచ్చిం దన్నారు. ఓట్ల దొంగతనంతో దొంగ ప్రభుత్వాన్ని నడుపుతున్న ఈ దొంగ ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో కాలం అధికారంలో ఉండలేడని హెచ్చరించారు.

## ప్రభుత్వ ఐటిఐ మైనారిటీస్‌లో మూడవ విడత అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** రిమ్స్ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ మైనారిటీస్ కాలేజీలో మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. పదవ తరగతి ఉత్తీర్ణులు మరియు ఫెయిల్ అయిన విద్యార్థుల నుండి దరఖాస్తులుకోరుతున్నారు.ప్రిన్సిపాల్ జ్ఞాన కుమార్ తెలిపిన ప్రకారం, డీజిల్ మెకానిక్ మరియు కంప్యూటర్స్ ట్రేడ్లకు పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు అర్హులు కాగా, వెల్డర్ ట్రేడ్‌కు పదవ తరగతి ఫెయిల్ అయినవారు కూడా అర్హులు.దరఖాస్తు ప్రక్రియ వివరాలు: ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు (మార్క్స్ లిస్ట్, టీ. సి, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు), ఫోటో, ఇమెయిల్ ఐడి, మొబైల్ నంబర్లతో కలిసి నేరుగా ప్రభుత్వ ఐటిఐ నందు హాజరై ఉచితంగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.అభ్యర్థులు స్వయంగా కూడా అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అయితే, రిజిస్టర్ చేసిన దరఖాస్తును తప్పనిసరిగా కాలేజీలో వెరిఫికేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది.దరఖాస్తుల చివరి తేదీ: 26 ఆగస్టు 2025అడ్మిషన్ కౌన్సిలింగ్ తేదీ: 29 ఆగస్టు 2025.ప్రిన్సిపాల్ జ్ఞాన కుమార్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### ఐటిఐ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** సంచాలకులు, ఉపాధి శిక్షణా శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ గురుకుల పారిశ్రామిక శిక్షణా సంస్థ (బాలికలు) లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్.రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు రాయలసీమలో ఒకే ఒక బాలికల గురుకుల పారిశ్రామిక శిక్షణా కేంద్రం ఉందని తెలిపారు. ఇక్కడ రుచికరమైన భోజనం, వసతి సౌకర్యాలు ఉన్నాయన్నారు.ఆగష్టు 26 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని,29 ను ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.వివరాలకు 98 66155258, 98494 97639 అనే సెల్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు

## 9 మంది జూదరులు అరెస్ట్

**- 21300 నగదు స్వాధీనం - ఎస్ ఐ వినోద్ కుమార్**

**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** జూదమండుతుండగా 9మంది పేకాట రాయలను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. దువ్వూరు మండల పరిధిలోని బుక్కాయపల్లి గ్రామంలో ఊరి చివర కంప చెట్లలో గురువారం జూదమాడుతుండగా 9 మంది పేకాట రాయుళ్ళ అరెస్ట్ వారి వద్ద నుంచి 21300 నగదు స్వాధీనం.చేసుకున్న వినోద్ కుమార్ తెలి పారు .వీరి మీద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పేడుతున్నట్లు తెలిపారు.

## ఐటిఐ మైనార్టీస్ నందు అడ్మిషన్కు మూడో విడత దరఖాస్తుల ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్థానిక కడప రిమ్స్ వద్ద ఉన్న ప్రభుత్వ ఐ.టి. ఐ మైనారిటీస్ నందు నందు 3 వ విడత అడ్మిషన్లకై 10 వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన ఆపై అర్హతలు వున్న విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నారు. అభ్యర్థులు నేరుగా తమ 10వ తరగతి మార్కుల జాబితా, టి.సి., కుల ధృవీకరణ పత్రం, ఆధార్, ఫోటో, మెయిల్ ఐ. డి., మొబైల్ నంబరు తీసుకొని ఐ. టి. ఐ వద్దకు వచ్చి ఉచితముగా ఆన్లైన్ ద్వారా అను పోర్టల్ లో దరఖాస్తును సమర్పించవలెను. అభ్యర్థులు స్వయముగా కూడా దరఖాస్తును వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకొనవచ్చును. రిజిస్టర్ చేసిన దరఖాస్తును తప్పని సరిగ వెరిఫికేషన్ చేయాలి. ఐ. టి. ఐ నందు డీజిల్ మెకానిక్, కంప్యూటర్స్ (కోపా) కోర్సులకు 10 వ తరగతి ఉత్తీర్ణత మరియు వెల్డర్ ట్రేడ్ కొరకు 10 వ తరగతి ఫెయిల్ అయిన వారు కూడా అర్హులు. కావున అర్హత, ఆసక్తి కల్గిన వారు వెంటనే ఈ నెల అనగ ఆగష్టు 26,2025 లోగ దరఖాస్తులను సమర్పించివలెను. 29 ఆగష్టు 2025 న అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించబడును. కావున ఈ అవకాశమును సద్వినియోగ పరుచుకొన వలెనని ప్రిన్సిపల్ ఎం. జ్ఞాన కుమార్ తెలియజేస్తున్నారు.

# యోగి వేమన విశ్వవిద్యాలయ అభివృద్ధికి చేయాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** వైవియు లో ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, లా, బిఎడ్ కళాశాలను ఏర్పాటు చేయాలి.ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వైవియులోని మేనేజ్మెంట్ బ్లాక్ వద్ద భారీగా విద్యార్థులతో ఆందోళన.యోగివేమన విశ్వవిద్యాలయ అభివృద్ధికి 100 కోట్ల నిధులు కేటాయించాలని నిర్మాణ దశలో ఆగిపోయిన భవనాలను పూర్తి చేయాలని జిల్లాలోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై వత్తిడి చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం వైవియులోని మేనేజ్మెంట్ బ్లాక్ వద్ద విద్యార్థులతో భారీగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా డి. యం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలగా అరకొర నిధులతో రాష్ట్రంలోని మిగతా యూనివర్సిటీల కంటే తక్కువ నిధులు కేటాయిస్తూ వైవియును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. జిల్లాలో విద్యాభివృద్ధి జరిగి ఇక్కడి విద్యార్థులు ఉన్నస్థాయికి వెళ్లాలంటే అది వైవియు అభివృద్ధితోనే సాధ్యం



అన్నారు. అనేక విషయాల్లో మంచి పరిశోధనాలు, భోదనా ఉన్న కూడా నిధుల కొరతతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం లేదన్నారు. వైవియులో ప్రధాన పరిపాలన భవనం, మేనేజ్మెంట్ భవనాలు, హాస్పిటల్, ప్రహరీ గోడ ఇలా అన్ని కూడా నిర్మాణ దశలో ఆగిపోయాయాన్ని, అదేవిధంగా వైవియు అభివృద్ధి ప్రణాళికలో ఉన్న వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ బంగ్లాలు, టీచింగ్, నాన్ టీచింగ్ నివాస సముదాయలు, స్కూల్ ఇలా వేటికి కూడా నిధులు ఇవ్వలేదన్నారు. ఇవన్నీ పూర్తతే దేశంలోని ప్రధాన యూనివర్సిటీలతో పోటీ పడే స్థాయిలో వైవియు ఉంటుందన్నారు. అదేవిధంగా వైవియులో ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, లా,బి.ఎడ్ లాంటి కళాశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# వినాయక విగ్రహ మండపాలకు అనుమతులు తప్పనిసరి

## ఎర్రగుంట్ల సిఐ విశ్వనాథరెడ్డి , ఎస్ఐ నాగ మురళి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** వినాయక విగ్రహ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా పొందాలని ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి , ఎస్ఐ నాగ మురళిలు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఎర్రగుంట్ల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండప, నిమజ్జన కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్, విద్యుత్ తదితర శాఖలతో అనుమతి ఉండాలన్నారు. అశ్లీల నృత్యాలకు అనుమతులు లేవని ఎవరైనా అతిక్రమించి ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలకు గురవుతారని తెలిపారు. విగ్రహ మండపం పరిసర ప్రాంతాల్లో మరియు నిమజ్జనం దగ్గర చిన్న పిల్లలను తీసుకెళ్ళ కూడదని సూచించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిమజ్జనం నిమిత్తం వెళ్ళే ప్రతి వాహనానికి రికార్డు ఖచ్చితంగా ఉండాలన్నారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన



సూచించారు. అనుమతి లేనిదే వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేయకూడదని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలో కచ్చితంగా పాటించాలని లేనిపక్షంలో వినాయక మండప కమిటీ నిర్వాహకులపై చర్యలు తప్పవని వారు సూచించారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు పరచాలి

## దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా.




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** అంగన్వాడీలకు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు పరచాలిఅంటూఅంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాతీయ కమిటీ పిలుపు లో భాగంగా దేశవ్యాప్త ఆందోళనలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ఏ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)బద్వేలు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సి డి పి ఓ) వారి కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం సిడిపిఓ శ్రీదేవి గారికి వినతి పత్రంని అందజేశారు. . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్ ను రూపొందించి అంగన్వాడి కార్యకర్తలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, పాలకులు, అధికారుల ఒత్తిడితో కార్యకర్తలు అనారోగ్యంతో పాటు గుండె జబ్బుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమన్వయం చేయటం పరిపాటి కానీ ప్రతి విషయానికి యాప్ ల ద్వారా అప్లోడ్ చేయాలని వేధించడం సరికాదన్నారు. కొన్ని ప్రాంతాల్లో సరైన సిగ్నల్స్ లేక అంగన్వాడీ కార్యకర్తలు అవస్థలు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించలేని గుడ్డి ప్రభుత్వాలు అధిక ధరల బారాలు మోపి వారిని మరింత అప్పుల ఊబిలోకి దించుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల విధానాలతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం మాత్రం అరకొర మెనూ చార్జీలు అమలు చేస్తూ వాటిని సైతం నెలల తరబడి చెల్లించకపోవడంతో నెలకు సుమారు మూడువేల రూపాయల పైబడి అంగన్వాడీ కార్యకర్తలు అప్పులు చేసి మరి చిన్నారులకు, లబ్ధిదారులకు భోజన వసతి కల్పించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. స్కీమ్ వర్కర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను దగా చేస్తుందని, ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని, వేధింపులకు చిరునామాగా మారిన యాప్ లను రద్దుచేసి, ఒక యాప్ ద్వారా మాత్రమే విధులు నిర్వహించేలా కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని ప్రభుత్వం నిర్దేశించిన వివరాలను ఆన్లైన్ చేయడంలో మురాయిస్తున్న మొబైల్ ఫోన్ల స్థానంలో నూతన అత్యాధునిక సాంకేతికత కలిగిన మొబైల్ ఫోన్లను అందించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలతో పాటు లబ్ధిదారుల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు,కో కన్వీనర్ పి.సి.కొండయ్య, యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు కె. సుభాషిని, ప్రాజెక్టు నాయకురాలు జయప్రద, కళావతి,కె.వి సుభాషిణి,సుజాత,రత్న, అమ్మణ్ణి,సుధా, శోభ,సుభద్ర, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి పంటలు ఎండుతున్నాయ్ అంటూ అధికారులకు విన్నవించుకుంటున్న రైతులు

**50 లక్షల అప్పులతో అరటి పంట సాగు విద్యుత్ ఇవ్వండి.**

**అవకాశం కల్పించకపోతే మా కుటుంబాలు వీధిన పడతాయి అంటూ రైతులు ఆవేదన..**

**చేతికి అందే పంట కళ్ళముందే నాశనం అవుతుందని పంట కోశాక అధికారుల ఇష్టమంటున్న రైతులు..**

**బద్వేల్ (కాసినాయన )మేజర్‌న్యూస్ :** ఒక్క అవకాశం ఇవ్వండి పంటలు ఎండుతున్నాయ్ అంటూ అధికారులకు విన్నవించుకుంటున్న రైతులు50 లక్షల అప్పులతో అరటి పంట సాగు చేశామని విద్యుత్ సరఫరా లేకపోవడంతో చేతికి అందిన పంటలు కళ్ళముందే ఎండిపోతున్నాయని విద్యుత్ సరఫరా అయ్యేలాఅవకాశం కల్పించకపోతే మా కుటుంబాలు వీధిన పడతాయి అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేతికి అందే పంట కళ్ళముందే నాశనం అవుతుందని పంట కోశాక అధికారుల ఇష్టమంటున్న రైతులు వివరాల్లోకి వెళితేశ్రీ అవధూత కాశినాయన మండలం లోప్రభుత్వంవారు మంజూరు చేసినపట్ట భూము లు కదా అని10 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి సుమారు 50 లక్షల రూపాయలు అప్పులుతెచ్చిసాగుచేసుకున్న అరటిపంట కొందరుకొండ పోరంబోకు భూములు ఆక్రమించి,బినామీ పేర్లతో ఆన్ లైన్ చేసుకుని దాదాపు400 ఎకరాలు అరటిపంట సాగుచేశారని వాటి ని రద్దు చేసి భూములు సీజ్ చేసి విద్యుత్ కనెక్ష న్లు తొలగించడంతో వారికారణంగా మేము సాగుచేసుకున్న అరటి పంటలుఎండి పోయేదశకు చేరుకున్నాయని,మాకు ఒక్క అవకాశం ఇచ్చిపంటకోసెంతవరకు విద్యుత్ పునరుద్ధరణ చేసి అప్పులభారం నుండి కాపాడాలని రైతులు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ లకు విన్నవించారు. కాశినాయన మండలంనా యునిపల్లిగ్రామ రెవెన్యూపొలంలో కొండపోరంబోకు భూములైనసర్వే నంబర్ 129-1 నందు 319 ఎకరాలు, సర్వేనెంబర్130లో162.9 ఎకరాలు ప్రభుత్వ కొండ పోరం బోకు భూమిగా ఉందని, ఈ సర్వే నెంబర్లలో దాదాపు 400 ఎకరాలు ఆక్రమించుకొని కబ్జా చేశారనే పిర్యాదులు జిల్లా కలెక్టర్ కు వెళ్లాయి.దీంతో బద్వేలు ఆర్డీఓ



ఆధ్వర్యం లో విచారించి సీజ్ చేశారు.ఈక్రమంలో ప్రక్కనేఉన్న నరసాపురం గ్రామస్తులకు పట్టాలు ఇచ్చిన భూములను నాయుని పల్లి కు చెందిన తోడేటి కృష్ణయ్య, రమణ య్య,వెంకతరామయ్య, సురేష్,వెంకటయ్య,లు ఒక్కొక్కరు దాదాపు 3 ఎకరాలు భూములను కొనుగోలు చేసి,ఒక్కొక్కరు 10 లక్షల రూపాయలు అప్పులు తెచ్చి అరటిపంట సాగుచేశారు.పంట ఏపుగా పెరిగింది. ఆక్రమించిన భూములను సీజ్ చేసి, విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు తొలగించి కనెక్షన్ లు తొలగించారు.దీంతో పంట నిలువునా ఎండిపోతుండటంతో వారం తా పంట కోసేంత వరకు ఒక్క అవకాశం ఇచ్చి ఆదుకోవాలని,పంట కోశాక, మీ చర్యలు ఎలా ఉన్నా అంగీకరిస్తామని జిల్లా కలెక్టర్,ఆర్డిఓ కు విన్నవించారు. జిల్లా కలెక్టర్ మా విన్నపాలు మన్నించి మాకు విద్యుత్ పునరుద్ధరణ చేసి ఆదుకొని అప్పుల భారం నుండి కాపాడాలని కోరారు.

# బహిరంగంగా బెల్ట్ షాప్ చర్యలు తీసుకునే వారే లేరా?



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని శంకవరం లో బహిరంగంగా బెల్ట్ షాప్స్ నిర్వహించి బహిరంగంగా మద్యం విక్రయాలు చేస్తుంటే సంబంధిత అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. కలసపాడు మండలానికి రెండు మద్యం షాపులు ఉంటే ఒకటి శంకవరం, మరొకటి కలసపాడు లో నిర్వహించారు. అయితే ఇటీవల శంకవరం లో ఉన్న మద్యం షాపు ను నిర్వాహకులు కలసపాడు కు మార్చారు.. అయితే శంకవరం గ్రామం మెయిన్ రోడ్ లో గతం లో మద్యం షాప్ ఉన్న రూమ్ లోనే ఓ వ్యక్తి వైన్స్ షాప్ తరహా లో బహిరంగంగా మద్యం విక్రయాలు చేస్తున్నారు.. దీని బట్టి చూస్తే పోలీస్, ఎక్సైజ్ అధికారుల కనుసనాలలోనే జరుగుతున్నట్లు ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఈ ఒక గ్రామమే కాకుండా మండలంలో అన్ని గ్రామాల్లో బహిరంగంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మధ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.. సంబంధిత అధికారుల వైఫల్యమే అక్రమ మధ్య విక్రయాలని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

# ఐకమత్యంతో పండుగలు నిర్వహించుకోవాలి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం పీస్ కమిటీ సభ్యులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు సమావేశం ఏర్పాటు చేసి రాబోయే పండుగలను కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో జరుపుకోవాలని వారికి సూచించారు, రానున్న పండుగలు శాంతియుతంగా జరిగేలా సహకరించాలని వారికి తెలిపారు, కమిటీ సభ్యులు శాంతి నెలకొల్పడంలో ప్రముఖ పాత్ర పోషించాలన్నారు, వివిధ మత సమూహాల నడుమ అవగాహన సహకారం పెంపొందించడంలో పీస్ కమిటీ సభ్యులు ముందుండాలన్నారు, ప్రజల్లో సామరస్యము ఐక్యత నెలకొల్పేలా తమ వంతు కృషి చేయాలని కోరారు,

# అందుల ఆశ్రమంలో అన్నదానం



**వేముల - పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని స్థానిక శ్రీనివాస థియేటర దగ్గర గల వీర నారాయణమ్మ అందుల ఆశ్రమంలో వేముల మండలం వేముల గ్రామానికి చెందిన నారుబోయిన ఈశ్వరమ్మ 5వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు నారు బోయిన గంగాధర్ యాదవ్ (లైబ్రరీ గంగాధర), నారుబోయిన ఆంజనేయులు అన్నదాన కార్య క్రమంను నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్ర మంలో 30 మంది వృద్ధులు దివ్యాంగులు పాల్గొ న్నారు. నిర్వాహకులు రామ్మోహన్ మాట్లాడుతూ అన్నదానం చేయడం మహా పుణ్య కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల మాజీ సర్పంచ్ నాగేశ్వరమ్మ, మస్తానయ్య ,శామీర్ తదితరులు పాల్గొన్నారు

# లింగాల ఐటిఐ కాలేజీ నందు మూడవ దప అడ్మిషన్లు ప్రారంభం

**లింగాల మేజర్‌న్యూస్** : లింగాల మండలంలోని లింగాల ఐటిఐ ప్రిన్సిపాల్ టీ. ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ లింగాల నందు 2025-26 విద్యా సంవత్సరం నకు పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థిని, విద్యార్థులకు మూడవ దఫాఅడ్మిషన్లకు ఆహ్వానము ఐటిఐ లింగాల నందు మిగిలి ఉన్న సీట్లకు 26-08-2025 సాయంత్రం 5 గంటల వరకుద్వారా అప్లై చేసుకొనవచ్చును. అప్లై చేసుకున్న అభ్యర్థుల స్థానిక లింగాల ఐటిఐ నందు వెరిఫికేషన్ చేయించుకొనవలెను. వెరిఫికేషన్ చేయించుకొనని యెడల మెరిట్ లిస్టులో మీపేరు నమోదు కాదు అని తెలిపారు.

# వేముల మండల వ్యాప్తంగా జరిగే వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

## వేముల మండల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్

## వివాదాస్పద ప్రదేశాల్లో మండపాల ఏర్పాటుకు అనుమతి లేదన్న ఎస్.ఐ

**వేముల మేజర్‌న్యూస్ :** ఈనెల 27వ తేదీన వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే ప్రతి ఒక్కరికి కూడా అనుమతులు తప్పనిసరి అని మండల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ మేరకు బుధవారం సాయంత్రం ఒక ప్రకటనను ఆయన విడుదల చేశారు.అందులో భాగంగా వేముల మండలం లో వినాయక చవితి సందర్భంగా ..పందిళ్లు,మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి పూర్తి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో ఇవ్వాలని సూచించారు.ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలని,అందుకు విద్యుత్ శాఖల అనుమతి కూడా తీసుకోవాలన్నారు.వివాదాస్పద ప్రదేశాల్లో మండపాల ఏర్పాటుకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు.విగ్రహాల ఎత్తు,బరువు,ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య,నిమజ్జనం చేసే తేదీ, సమయం,నిమజ్జన మార్గం,విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలని పేర్కొన్నారు.భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండాలని స్పష్టం చేశారు. పందిళ్లు గాని,విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదని, బ్యానర్లు కాని,ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన ఉంచి ప్రజల రాకపోకలకు ఇబ్బంది చేకూర్చ రాదని,మండపాల వద్ద మందు గుండు సామాగ్రిని వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని, పందిళ్ల వద్ద అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు ఏర్పాటు చేయకుండా కమిటీ ముఖ్య బాధ్యత వహించాలని పేర్కొన్నారు. భద్రత కోసం తగినంత మందిని అపేరియా ఉత్సవ కమిటీ నిర్వా హకులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



# ఆర్యవైశ్య సభ నూతన అధ్యక్షులుగా బళ్లాని చెన్నకేశవ ప్రసాద్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణ ఆర్యవైశ్య సభ అధ్యక్షులుగా బళ్లాని చెన్న కేశవ ప్రసాద్ ను బుధవారం జరిగిన ఆర్యవైశ్య సభ సమావేశంలో ఏకగ్రీవంగా కైనట్లు ప్రస్తుత అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ ప్రకటించారు,

# విద్యార్థులకు ఇంటర్ నెట్, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన తప్పనిసరి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు ఇంటర్ నెట్, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన తప్పనిసరి కలిగి ఉండాలనిబద్వేలు ప్రొభషనరీ. ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు గురువారం బద్వేలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూలో గురువారం విద్యార్థులకు పి.ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు ఇంటర్నెట్ సోషల్ మీడియా పరంగా వచ్చే లాభ నష్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ నెట్ ద్వారా విద్యార్థులకు ఎంత మంచి జరుగుతుందో అంతే స్థాయిలో చెడు మార్గాలలో పయనించేందుకు అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇంటర్నెట్ సోషల్ మీడియాలో వచ్చు కార్యక్రమాలను విద్య అభ్యున్నతి కొరకు అదేవిధంగా సమాజ శ్రేయస్ కొరకు ఉపయోగించే దృశ్యాలని వీచించాలని అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే దృశ్యాలను విద్యార్థులు దృష్టి సారించకుండా ఉండాలన్నారు. సోషల్ మీడియా వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువులు, నైపుణ్యాలు నేర్చుకునే దశలో, సామాజిక మాధ్యమాల వలలో చిక్కుకుంటే భవిష్యత్తు నష్టపోవాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా విద్యార్థులు తెలిసి తెలియక చేసే పొరపాటు వల్ల సైబర్ నేరాల బారిన పడుతున్నారని . విద్యార్థులు సైబర్ నేరాల వలలోపడకుండా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు ఛైర్మన్‌గా సాంబ శివారెడ్డి

## ఎమ్మెల్యే పుట్టా సమక్షంలో ప్రమాణ స్వీకారం

## భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో బ్రహ్మంగారిమఠం మండలం సహకార బ్యాంకు ఛైర్మన్ గా యల్లటూరు సాంబ శివారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మంగారిమఠం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసుకొని, భారీ ర్యాలీ స్థానిక సహకార బ్యాంకు ప్రాంగణంలోకి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా, అధికారుల సమక్షంలో ఛైర్మెన్ గా యల్లటూరు సాంబ శివారెడ్డి, డైరెక్టర్ లుగా చాపాటి సురేష్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఛైర్మెన్ సాంబ శివారెడ్డి మాట్లాడుతూ నేను గత 25 సంవత్సరాలుగా రాజకీయంలో ఉన్నానని, గత నాయకులు నాకు ఎటువంటి పదవులు ఇవ్వలేదని,కానీ మన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నామీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చారని అన్నారు. నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చినందుకు బ్రహ్మంగారిమఠం మండలం లోని ప్రతి రైతుకు సహకార బ్యాంకు ద్వారా వచ్చే ప్రతి ఋణ సదుపాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు అధికారులు, బ్రహ్మంగారిమఠం మండల టిడిపి అద్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఏపీ రవీంద్ర,మండల నాయకులు ముడమాల పోలిరెడ్డి, యస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి, కానాల మల్లిఖార్జున రెడ్డి, పూజ శివ యాదవ్ , మేకల సుధాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాసంస్థల వద్ద శక్తి టీములు నిఘ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో పాఠశాలలు, కళాశాలల వద్ద గురువారం శక్తి టీములు నిఘ పెట్టారు, అల్లరిముకాల బరతం పట్టేందుకు రద్దీ ప్రాంతాలలో మఫ్టీలో తిరుగుతూ మహిళలు, బాలిక లకు మేమున్నామంటూ భరోసా కల్పించారు, జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని 'శక్తి' టీములు ఎస్.ఐ శాంతమ్మ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల వద్ద గస్తీని ముమ్మరం చేశారు. నగరంలోని ఈవ్ టీజింగ్ జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాం తాలను జల్లెడ పట్టారు. ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే వెంటనే అదుపులోకి తీసుకునేలా చర్యలు చేపట్టారు. మఫ్టీలో తిరుగుతూ మహిళలు, బాలికల భద్రతకు మేమున్నామంటూ...భరోసా కల్పిస్తున్నారు.రద్దీ ప్రదేశాలైన పాత బస్సు స్టాండ్, గాంధీ సర్కిల్, రామకృష్ణ హై స్కూల్, బిల్ట్ అప్ సర్కిల్, వినాయక్ నగర్ సర్కిల్, అల్మాస్ పేట, బి.కె.ఎం వీధిలో 'శక్తి' టీములు విస్తృతంగా తిరుగుతూ ఆకతాయిల ఆగడాలకు చెక్ పెడుతున్నారు.ఓ వైపు మహిళల భద్రతకు భరోసా కల్పిస్తూనే విద్యార్థులకు 'శక్తి' యాప్ పై అవ గాహన కల్పిస్తున్నారు. గురువారం 80 మంది మహిళల మొబైల్ ఫోన్స్ లో 'శక్తి' యాప్ రిజిస్ట్రేషన్లు చేసుకునేలా అవగాహన కల్పించారు. నగరంలోని రవీంద్ర నగర్ ఎం.పీ.పి స్కూల్, శారదా హై స్కూల్, మారుతీ స్కూల్, నేషనల్ స్కూల్, చెమ్ముమియాపేట జిల్లా పరిషత్ స్కూల్ లలో, ఎస్.వి డిగ్రీ కాలేజ్,ఎస్.వి ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# విద్యార్థుల మానసిక దృఢత్వానికి కే. యస్. ఆర్. యం ఇంజినీరింగ్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం




కేఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెష్మన్ ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా, మొదటి సంవత్సరం విద్యార్థులకు "మానసిక దృఢత్వం"పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్), కడపకు చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆర్. వెంకట రాముడు హాజరై విద్యార్థులను ఉద్దేశించి విలువైన ప్రసంగం చేశారు."మానసిక ఆరోగ్యం విద్యార్థి జీవితంలో కీలకం" అని పేర్కొన్న డాక్టర్ వెంకట రాముడు విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి, భావోద్వేగ స్థిరత్వం, ధైర్యం పెంపుదలపై చక్కటి సూచనలు చేశారు.అలాగే 15-25 వయస్సు యువతలో మత్తుపదార్థాల దుర్వినియోగం పెరుగుతోందిని హెచ్చరిస్తూ, డిప్రెషన్, తోటి పిల్లల ఒత్తిడి వంటి కారణాలతో డ్రగ్స్ వైపు అడుగులు వేయడం ఎంత ప్రమాదకరమో వివరించారు."డ్రగ్స్‌కు నో చెప్పండి జీవితానికి అవును చెప్పండి" అనే నినాదంతో విద్యార్థులను మత్తుకు దూరంగా ఉండమని చైతన్యపరిచారు. నశాముక్త్ భారత్ వంటి కార్యక్రమాల వివరాలతో పాటు, డీ-అడిక్షన్ సెంటర్ల సహాయం తీసుకోవాలని సూచించారు.డాక్టర్ వెంకట రాముడు కళాశాల దశను వ్యక్తిత్వ వికాసానికి ఓ గొప్ప అవకాశంగా అభివర్ణించారు.కార్యక్రమం చివరిలో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లో విద్యార్థులు పరీక్షల ఒత్తిడి, సమయ నిర్వహణ, జీవనశైలి వంటి విషయాలపై సందేహాలను వ్యక్తపరిచి, చక్కటి మార్గదర్శకత్వాన్ని పొందారు.ఈ కార్యక్రమం విద్యార్థుల మనోబలాన్ని పెంచేందుకు, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడిందని విద్యార్థులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. రామచంద్రారెడ్డి (హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి), డాక్టర్ టి. రమేష్ బాబు, మేరీ జాస్మిన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంగతాయి ఆడుతున్న వ్యక్తులు అరెస్టు

## కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి.

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి కి రాబడిన సమాచారం మేరకు పోరుమామిళ్ల మండలం, పోరుమామిళ్ల చెరువులోని కంప చెట్ల వద్ద మంగతాయి అను జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులలో (ఇద్దరు వ్యక్తులు పారిపోయినారు) పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 12,200/- రూపాయల నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

# ఎంపీ పుట్ట మహేష్‌ను కలిసిన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ తనయుడు ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ ను శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ కలిసి మఠం అభివృద్ధి పనులపై ఆయనకు వివరించారు. మఠం అభివృద్ధి దృష్ట్యా ప్రసాదం స్కీమ్ నిధులు మంజూరు చేయాలని ఆయన కోరడం జరిగింది. అనంతరం స్వామి వారి శేష వస్త్రం స్వామివారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సాంబశివరెడ్డి, యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, పూజ శివ యాదవ్, మఠం సిబ్బంది కిరణ్ ఉన్నారు.

# రూరల్ పాస్టట్ నూతన కమిటీ కౌన్సిలర్ మెంబర్‌గా స్వర్ణ ప్రభాకర్



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని సగిలేరు ఒడ్డున వెలసి ఉన్న పరి పేతురు పరి పౌలు దేవాలయంలో నూతన కలసపాడు రూరల్ పాస్టేట్ నూతన కమిటీ కౌన్సిల్ మెంబర్‌గా స్వర్ణ ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పరి పేతురు పరి పౌలు దేవాలయంలో సమావేశం జరిగిన నూతన కమిటీ ఎనిమిది గ్రామాలు సంఘ నాయకులు ఆయా గ్రామాల నుంచి వచ్చిన 14 కమిటీ సభ్యులు రెవరెండ్ ఎంఎఫ్ఎస్ ఆనంద్ కుమార్ డి.సి ఎన్నికల అధికారిగా వ్యవహరించడం జరిగినది ఈ పాస్టేట్ కమిటీ పాస్టేట్ కార్యదర్శిగా దాసరి ఏలియా కోశాధికారిగా కే ప్రసాద్ రావు డిన్నరీ కమిటీ ఎం రాజారత్నం మార్తమ్మ దయాసిస్ కౌన్సిల్ మెంబర్‌గా స్వర్ణ ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆయా గ్రామాల పాస్టేట్ కమిటీ సభ్యులకు శాంతియుతంగా జరిగినందుకు సహకరించిన సీఐ శ్రీనివాసులుకు ఎస్సై తిమోతికి హెడ్ కానిస్టేబుల్ గోవిందు, నాగార్జున రెడ్డి, జాకీర్ కానిస్టేబుల్ భాస్కర్, శీను, జగదీష్ పోలీసు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. 2025 నుండి 2028 కమిటీ సభ్యులుగా కొనసాగుతారు ఇందులో కొంతమంది పాల్గొన్నవారు 8 గ్రామాల సంఘ కాపరులు కమిటీ నెంబర్లు సభ్యులు పాల్గొన్నారు రెవరెండ్ ఎం.ఎస్.ఎఫ్ ఆనంద్ కుమార్ తెలిపారు.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

### మండపాల వద్ద తప్పనిసరిగా భద్రత ఏర్పాట్లు
### ఏదైనా సంఘటనకు కమిటీ సభ్యులదే బాధ్యత
### పీస్ కమిటీ సమావేశంలో – ఎస్సై పెద్ద ఓబన్న




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగను శాంతియుతంగా, చట్టబద్ధంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న తెలిపారు, కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వల్లూరు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశం, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మతపరమైన, సామాజిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎస్సై పెద్ద ఓబన్న మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అన్నారు, మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ సింగిల్ విండో విధానంలోనే పర్మిషన్ పొందాలని, ఏ విధమైన నిబంధనల ఉల్లంఘనకు అవకాశం ఉండదన్నారు, మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లలో ఎటువంటి సమస్య తలెత్తినా దానికి పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని హెచ్చరించారు, వినాయక మండపాల వద్ద 24 గంటల పాటు కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలని, సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్విప్‌మెంట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు తప్పనిసరిగా ఉండాలన్నారు, పోలీస్ శాఖతో నిరంతరం సమన్వయం కలిగి ఉండాలని చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు, రోడ్లపై మండపాలు పెట్టకూడదు. ప్రైవేటు స్థలాల్లో మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలి ఆ స్థలానికి సంబంధించి భూమి యజమానుల నుంచి అనుమతి తప్పనిసరి చుట్టుపక్కల ప్రజలకు అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా, సామరస్య వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు, మతపరమైన లేదా రాజకీయ ఉద్రిక్తత ఉన్న ప్రాంతాల్లో మండపాల ఏర్పాటు ఉండదన్నారు, వినాయక ఉత్సవాల్లో డీజే సిస్టమ్, మైకులు, డ్రమ్స్, బాణసంచా వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో లౌడ్ స్పీకర్లు వినియోగించవద్దని సూచించారు, విద్యుత్ శాఖ అధికారులతో సమన్యం కలిగి ఉండాలన్నారు, వినాయక చవితి ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలన్నారు, పండుగ సందర్భంగా వృథాగా ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాల్సిన అవసరం ఉందని, పర్యావరణాన్ని దెబ్బతీయకుండా పండుగ జరుపుకోవాలన్నారు, భక్తిశ్రద్ధలతో, శాంతి, సామరస్యంతో వినాయక చవితిని జరుపుకోవాలని తెలిపారు, ఈ సమావేశంలో ఏఎస్ఐ ప్రసాద్, సొసైటీ చైర్మన్ మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, వల్లూరు మండలానికి చెందిన అన్ని మతాల గ్రామ పెద్దలు, సంఘ నాయకులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు..

# ఇండియా కూటమి తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి

### ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఇండియా కూటమి తరపున రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించబడ్డారని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష తెలిపారు. గురువారం స్థానిక ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు బిడ్డ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో మద్దతు అవసరమని వివరించారు. ఒక సాధారణ రైతు కుటుంబం నుండి సుప్రీం కోర్టు న్యాయమూర్తి వరకు రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎదిగారని, దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక మరియు ప్రగతిశీల న్యాయవాదుల్లో ఒకరని తెలిపారు. ఆయన ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా, గువాహటి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించారని, ఆయన ఎల్లప్పుడూ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిర్భయంగా పోరాడారన్నారు. ఆయన తీర్పులను చదివితే పేదల పక్షాన ఎన్నో తీర్పులు ఇచ్చారు. అలాగే రాజ్యాంగాన్ని, మౌలిక హక్కులను కాపాడారన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి పిల్ మార్గదర్శకాలను బలోపేతం చేసినందుకు కూడా ప్రసిద్ధి చెందారన్నారు. అలాంటి నాయకత్వం ఉన్న అభ్యర్థిని ఎంపీలు గెలిపించడం దేశానికీ, రాష్ట్రానికీ అవసరమని అభిప్రాయపడ్డారు. పార్టీలకు, వర్గాలకు అతీతంగా అందరు ఎంపీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ పార్టీలు తెలుగు బిడ్డ సుదర్శన్ రెడ్డిని ప్రోత్సహించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు, మతాలకు అవకాశాలు మరియు మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ప్రస్తుత ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి సానుకూలంగా ఆలోచించాలని పిలుపునిచ్చారు.

# సహకార సంఘం సొసైటీని బలోపేతం చేయాలి

### రైతులకు ఎరువులు, రుణాలు సకాలంలో అందజేయాలి
### సొసైటీ అధ్యక్షులు రామమోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు విత్తనాలు, మరియు వ్యవసాయ రుణాలు సక్రమంగా అందించి దువ్వూరు సహకార సొసైటీని అభివృద్ధి చేయాలని నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన దువ్వూరు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు పోలు రామ మోహన్ రెడ్డికి, డైరెక్టర్లు మార్తల వెంకటేశ్వర్ రెడ్డి , బోధనపు శివశంకర్ లకు సూచించారు. గురువారం దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దువ్వూరు.చైర్మన్ గా పోలు రామమోహన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు ఉపయోగపడేలా ఎరువులు, మరియు అర్హులైన వారికి రుణాలు అందేజేసి రైతుల సంక్షేమానికి కృషి చెయ్యాలి అని తెలియజేసినారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనను గుర్తించి సొసైటీ అధ్యక్షునిగా నియమించినందుకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కు, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ టిడిపి కన్వీనర్ పాపినేని రాంబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. సహకార సొసైటీలో రైతులకు అందుబాటులో ఉండి సకాలంలో ఎరువులు రుణాలు రైతులకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సహకార సొసైటీ సీఈవోలు, ఉద్యోగుల సమక్షంలో రామ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పట్టణ టిడిపి కన్వీనర్ రాంబాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

# అంగన్వాడీలకు వేతనాలు పెంచడంతోపాటు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలి

### అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి
### ఏ ఐ టి యు సి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు. రాణి. చంద్రశేఖర్ డిమాండ్




**కమలాపురం, మేజర్‌న్యూస్:** అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని. ఎఫ్ ఆర్ ఎస్, రద్దుచేయాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని ఆగస్టు 21న దేశ వ్యాపితంగా అఖిల భారత అంగన్వాడీ యూనియన్ బ్లాక్ డే నిర్వహించాలని నిర్ణయించింది. అఖిల భారత పిలుపులో భాగంగా మన రాష్ట్రంలో, ఎఐటియుసి, అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఈ దినం ప్రాజెక్టు / మండల కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు డి రాణి, పి చంద్రశేఖర్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు గురువారం నాడు స్థానిక కమలాపురంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు అనంతరం సిడిపిఓ శ్రీలత కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు. మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదు. ఈ కాలంలో పనిభారం పెదిగింది. 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారు. అయినా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవటం లేదు. అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పోషణట్రాక్టరు, బాలసంజీవిని యాప్పు అమలుకు సపోర్ట్ చేయటంలేదు. లబ్దిదారులు కు ఫోటోక్యాప్చర్, ఓటివ్, ఎఫ్ ఆర్ ఎస్, ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరుకులు అన్ని ఒక్కసారి గా రావటం లేదు. నెట్ సిగ్నల్ లేకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడంవలన లబ్దిదారులందరూ ఇంద్రులు పడుతున్నారు.కావున యాప్ లు కలిసి ఒక యాప్ గా మార్పుచేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ , ఇన్, అవుట్ రద్దు చేయాలని, సెంటరు నిర్వహణకు ట్యాబుల్ ఇవ్వాలని 5జి నెట్ ఇవ్వాలని ప్రధాన మంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదని. డిమాండ్ చేశారు అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని. , గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్ల ప్రవెూషన్ లకు గైడెన్స్ రూపొందించాలని కోరుతున్నాం. వెంటనే అంగన్వాడీ యూనియన్స్ ను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సెక్టార్ నాయకులు శివకుమారి అరుణ యశోద శైలజ వాణి వసంత కుమారి తులసి సునీత శుభ రత్నమ్మ నాగలక్ష్మి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మురారచింతల విలేజ్ హెల్త్ క్లినిక్ 3:45 మూసివేత

### పట్టించుకోని అధికారులు




**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని మురారి చింతల సచివాలయ పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్ లో విధులు నిర్వహిస్తున్న ఎం ల్ హెచ్ పి,,పుష్పావతి విధులకు సరిగా రాదని ఆ గ్రామస్తుల సమాచారం అలాగే గురువారం3:45 నిమిషాలకే ఆమె విలేజ్ క్లినిక్ లో నుంచి ఇంటికి వెళ్లిపోయిన ఎం ల్ హెచ్ పి,ఈమె పనితీరు కొన్ని రోజుల నుంచి ఇలాగే ఉందని గ్రామస్తులు అన్నారు. అధికారులకు చెప్పినప్పటికీ అధికారులు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.